

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి.. అందుకే దేవుడు మీద కానీ మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు

- డా బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 157 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (30-07-2023) పేజీలు : 9

## నీటి తటాకాలు.. బురద రోడ్లు.. అస్తవ్యస్తంగా జగనన్న కాలనీలు

**- జగనన్న మోసాన్ని ఎండగట్టిన జనసేన శ్రేణులు**

**- రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ డిజిటల్ క్యాంపెయిన్**

**- గృహనిర్మాణ శాఖ మంత్రి నియోజకవర్గంలో పోలీసుల ఆంక్షలు... అరెస్టులు**



**మంగళగిరి, (జనస్వరం) :** నీటి తటాకాలు.. బురద రోడ్లు.. మొండి గోడలు.. పైకి తేలిన పునాదులు.. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల దుస్థితి ఇది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇంటి పట్టాలు ఇచ్చి జగన్ సర్కార్ చేసిన మోసాన్ని ప్రపంచానికి తెలియజెప్పే బృహత్తర కార్యక్రమానికి జనసేన పార్టీ శ్రీకారం చుట్టింది. చినుకు పడితేనే వరదలు వచ్చే జగనన్న కాలనీల స్వరూపాన్ని బాహ్య ప్రపంచానికి తెలియజెప్పే కార్యక్రమాన్ని నిర్వహించింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జగనన్న కాలనీలను జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు సందర్శించి అక్కడున్న వాస్తవ పరిస్థితిని ఫోటోలు, వీడియోల ద్వారా ప్రపంచానికి తెలియచెప్పారు. జగనన్న కాలనీల కోసం సేకరించిన భూమిలో కోట్లాది రూపాయలు వెనకేసుకున్న వైసీపీ నేతలు, పేదలకు పట్టాలు పంపిణీ పేరుతో వారిని నిండా ముంచిన వైనాన్ని కళ్లకు కట్టారు. కనీసం ఇల్లు కట్టుకోవడానికి కూడా వీలు లేని ప్రాంతాల్లో వారు పడుతున్న బాధలు: క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన జనసిన నేతలను సైతం కదిలించాయి. చాలా చోట్ల లబ్ధిదారులే తమ వెతలను బాధలను చెబుతూ స్వయంగా జగనన్న కాలనీల వద్దకు జనసేన నాయకులను తీసుకువెళ్లి పరిస్థితిని వివరించారు. ఇక గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న పెడన నియోజకవర్గంలో జగనన్న కాలనీ దుస్థితిని వివరించే ప్రయత్నం చేసిన జనసేన శ్రేణులను పోలీసుల సాయంతో అడ్డుకుని అక్రమ అరెస్టులకు పాల్పడ్డారు. జగనన్న కాలనీల మోసాన్ని బట్టబయలు చేసిన డిజిటల్ క్యాంపెయిన్‌లో పార్టీ పీఏసీ సభ్యులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల ఇంచార్జులు, వీర మహిళలు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులతోపాటు మండల కమిటీల సభ్యులు సైతం తమ తమ పరిధిలో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు.

**గోదావరి జిల్లాల్లో..**

జగనన్న కాలనీల పేరుతో వైసీపీ ప్రభుత్వం పేదలను నిలువునా ముంచిదని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇంఛార్జ్ కందుల దుర్గేష్ పేర్కొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జన సైనికులు, వీరమహిళలతో పాటు వెళ్లి జగనన్న లే అవుట్లను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన పునాదులను ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. కాకినాడ రూరల్, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో పీఏసీ సభ్యులు పంతం నానాజీ, పితాని బాలకృష్ణ, వివిధ నియోజకవర్గాల్లో ఇంచార్జులు, జనసైనికులు, వీర మహిళల ఆధ్వర్యంలో జగనన్న కాలనీల పరిశీలన కార్యక్రమం జరిగింది. అడుగు లోతు నీటిలో మునిగిన అసంపూర్తి నిర్మాణాలను ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలోని జగనన్న కాలనీలన్నింటిలోనూ వర్షపు నీటితో నిండి ఉన్న దృశ్యాలే దర్శనమిచ్చాయి. వర్షాలు తగ్గి రెండు రోజులు గడుస్తున్నా నీరు పోయే దారిలేక, కాలనీల్లో రోడ్లు సైతం నీటిలో నిండి ఉన్నాయి. కొన్ని కాలనీల్లో మొకాలు లోతు బురదతో నిండిపోయాయి. ఇళ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావుతో పాటు అన్ని నియోజకవర్గాల ఇంఛార్జులు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించారు.

**ఉమ్మడి కృష్ణాలో ఉద్రిక్తతల మధ్య..**

ఉమ్మడి కృష్ణా జిల్లాలో జనసేన శ్రేణుల జగనన్న కాలనీల సందర్శన కార్యక్రమం ఉద్రిక్తతల నడుమ సాగింది. గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న పెడన నియోజకవర్గం కేంద్రంలో పైడమ్మ తల్లి కాలనీకి సమీపంలో జగనన్న కాలనీ సందర్శనకు వెళ్లిన యడ్లపల్లి రామ్ సుధీర్, ఇతర నాయకులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. జగనన్న కాలనీలు సాక్షిగా మంత్రి జోగి రమేష్ అక్రమాలు బయటపడతాయనే తమను అక్రమంగా అరెస్టు చేయించినట్టు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మండిపడ్డారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ జనసేన శ్రేణులు జగనన్న కాలనీ మోసాన్ని బట్టబయలు చేశాయి. ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ పెనమలూరు, గన్నవరం, పెడన, అవనిగడ్డ తదితర నియోజకవర్గాల పరిధిలో స్థానిక పార్టీ నాయకులతో కలసి జగనన్న కాలనీలు సందర్శించారు. తాను సందర్శించిన అన్ని కాలనీల్లోనూ మోకాల్లోతు నీరు నిలిచి ఉండడాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

**పడవలో కాలనీ పరిశీలన**

మచిలీపట్నం నియోజకవర్గ కేంద్రానికి సమీపంలోని కరగ్రహారం జగనన్న కాలనీని ఆ నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రామకృష్ణ పడవలో పెళ్లి సందర్శించాల్సి వచ్చింది. అది నీటి సరస్సా, జగనన్న కాలనీనా అధికార పార్టీ నాయకులే చెప్పాలని డిమాండ్ చేశారు. పామర్రు, గుడివాడ నియోజకవర్గాల్లో తాడిశెట్టి నరేష్, బూరగడ్డ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో అన్ని మండలాల పరిధిలో జగనన్న కాలనీల దుస్థితిని పార్టీ శ్రేణులు ఎండగట్టాయి. విజయవాడ పట్టణ వాసుల కోసం ఇబ్రహీంపట్నం వద్ద జగన్న కాలనీని పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్ సందర్శించి వైసీపీ మోసాన్ని ఎండగట్టారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు గన్నవరం నియోజకవర్గం వణుకూరు లేఅవుట్ దుస్థితిని కళ్లకు కట్టారు. మైలవరం నియోజకవర్గంలో ఇంఛార్జ్ అక్కల రామ్మోహన రావు, నూజివీడు నియోజకవర్గంలో బర్మా ఫణిబాబు, మరీదు శివరామకృష్ణల ఆధ్వర్యంలో నాలుగు మండలాల పరిధిలో జగనన్న లేఅవుట్ల దుస్థితిపై డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించారు.

**చెరువుల్ని తలపించిన ఉమ్మడి గుంటూరు జిల్లా జగనన్న కాలనీలు**

ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ జగనన్న కాలనీల మిగతాది 4 లో ...

## నెదర్లాండ్స్ చేరుకున్న పీఏసీ సభ్యులు నాగబాబు

### ఆమ్ స్టర్ డ్యామ్ ఎయిర్ పోర్టులో ఘనస్వాగతం

**మంగళగిరి, (జనస్వరం) :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు యూరోప్ పర్యటనలో భాగంగా శుక్రవారం నెదర్లాండ్స్ చేరుకున్నారు. ఆమ్ స్టర్ డ్యామ్ విమానాశ్రయంలో నాగబాబుకి ఎస్ఆర్ఎస్ఐ జనసేన శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఇక్కడ రెండు రోజుల పాటు నాగబాబు పర్యటిస్తారు. ఎన్ఆర జనసైనికులు, వీర మహిళలతో సమావేశమవుతారు. పది రోజులుగా నాగబాబు యూకే, ఐర్లాండ్, జర్మనీ దేశాల్లో పర్యటించి ప్రవాస భారతీయులను కలిసి పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించిన విషయం తెలిసిందే. నెదర్లాండ్స్‌లో ఉన్న ప్రవాస భారతీయులను నాగబాబు కలిసి జనసేన పార్టీ భవిష్యత్తు కార్యక్రమాల మీద, పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రవాస భారతీయుల్లోకి ఎలా తీసుకువెళ్లాలని అంశాలపైన చర్చిస్తారు.




## వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలి

**- మోరంచపల్లి ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సాయం చేయాలి.**

**- సహాయక చర్యల్లో జనసేన శ్రేణులు పాలుపంచుకోవాలి.**



**హైదరాబాద్, (జనస్వరం) :** తెలంగాణలో ఎడతెగని భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాలకు తోడు వరద ప్రభావం కూడా భూపాలపల్లి జిల్లాలో పలు గ్రామాలను జల దిగ్బంధం చేసింది. భూపాలపల్లి జిల్లా, మోరంచపల్లి గ్రామం వరదలో చిక్కుకున్న విషయం తెలిసిందన్నారు. దాదాపు 200 కుటుంబాలు సాయం కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. అలాగే ములుగు జిల్లాలోని ముత్యాలధార జలపాతం వద్దకు వెళ్ళిన 40 మంది పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయిన విషయం ఆందోళన కలిగిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం, విపత్తు నిర్వహణ బృందాలు సత్వరమే బాధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు చేయాలన్నారు. మరో పక్క నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్ట్ గరిష్ట స్థాయి దాటి మిగతాది 4 లో ...

### మహిళలు... బాలికల అదృశ్యంపై

## జగన్ సర్కార్ ఇప్పుడేం చెబుతుంది?

**- ఫ్యాక్ట్ చెక్ పేరుతో మసి పూసి మారేడు కాయ చేయాలని చూశారు**

**- గణాంకాల ఆధారంగానే పవన్ కళ్యాణ్ వాస్తవాలు వెల్లడించారు**



**మంగళగిరి, (జనస్వరం) :** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా మహిళలు, బాలికల అదృశ్యంపై ఇచ్చిన రాజ్యసభకు సమాచారాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పెద్దలు చదువుకోవాలి. 2019 నుంచి 2021 మధ్య కాలంలో 30 వేల మందికిపైగా మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని ఆ సమాచారంలో స్పష్టంగా చెప్పారు. ఇదే విషయాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో ప్రజలకు తెలియచెప్పారు. జగన్ ప్రభుత్వంలోని మంత్రుల నుంచి పోలీసు ఉన్నతాధికారుల వరకూ ఈ వాస్తవాలపై అర్థంపర్థం లేని వ్యాఖ్యలు చేశారు. ఫ్యాక్ట్ చెక్ పేరుతో తప్పుడు లెక్కలు చూపించి మసి పూసి మారేడు కాయ చేసిన అధికార యంత్రాంగం కేంద్ర హోమ్ శాఖ పార్లమెంట్‌కి ఇచ్చిన సమాచారంతో ఏం చెబుతుంది? ఇప్పుడు కేంద్ర హోమ్ శాఖ ఇచ్చిన గణాంకాలను కూడా మిగతాది 4 లో ...

**ఎడిటోరియల్**

# మట్టినీ వదలని మాఫియా!

- **రాష్ట్రవ్యాప్తంగా అక్రమ తవ్వకాలు**
- **వేలాది కోట్ల రూపాయలు హాంఫట్**
- **ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం**
- **వైసీపీ నేతల అండదండలు**
- **నోరుమెదపని అధికార గణం**
- **అర్థరాత్రులు సైతం ఆగని రవాణా**

గంజాయి మాఫియా... డ్రగ్స్ మాఫియా... మద్యం మాఫియా... బియ్యం మాఫియా... ఇసుక మాఫియా... గనుల మాఫియా...

వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎక్కడ చూసినా మాఫియా రాజ్యమే. అనధికారికంగా వనరులను దోచుకోవడం, అక్రమంగా వేలాది కోట్ల రూపాయలను కొల్లగొట్టడం అడుగడుగునా కనిపిస్తున్న సత్యమే. ఇప్పుడు ఈ మాఫియాల జాబితాకి మరో అంశం కూడా తోడైంది.

**అదే మట్టి మాఫియా!**

పైకి చూస్తే ఏదో పని కోసం మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని అనిపిస్తుంది. తరచి చూస్తే భారీ ఎత్తున జరుగుతున్నాయని అర్థమవుతుంది. ఆరా తీస్తే అదంతా అక్రమంగా జరుగుతున్న దందా అని బోధపడుతుంది. ఇంకా లోతుగా పరిశీలిస్తే ఈ వ్యవహారం వెనుక వైకాపా నేతల అండదండలు ఉన్నాయని తేటతెల్లమవుతుంది. అందుకే ఎక్కడా రెవెన్యూ అధికారులు పట్టించుకోరు. పోలీసు అధికారులు నోరు మెదపరు. ఎక్కడైనా, ఎవరైనా నిలదీసినా ప్రయోజనం ఉండదు. ఫిర్యాదు చేసినా ఫలితం ఉండదు. రైళ్లలో ప్రయాణిస్తూ కిటికీలోంచి బయటకి చూసినా, బస్సులలో వెళుతూ అటూ ఇటూ చూసినా, ఏ వాహనంపై ఎక్కడికి వెళుతున్నా... అందరికీ సర్వసాధారణంగా కనిపిస్తున్న దృశ్యం ఒకటే. దూరంగా భారీ క్రేన్లు మట్టిని తవ్వి పోస్తుంటాయి. ఆ పక్కనే లారీలు, ట్రక్కులు మట్టితో నిండిపోతూ ఉంటాయి. రోడ్లపై మట్టి నింపుకున్న వాహనాలు యధేచ్ఛగా తిరుగుతూ ఉంటాయి. అంతక్రితం మైదానంలా ఉండే ప్రాంతాలు పెద్ద పెద్ద గోతులతో, లోయల్లాగా కనిపిస్తూ ఉంటాయి. ఇక కొండలైతే ఎవరో అంటకత్తెర వేసి బోడిగుండు కొట్టించినట్టు దర్శనమిస్తాయి. అది పోరంబోకు స్థలం కావచ్చు... చెరువు కావచ్చు... కాల్వ గట్టు కావచ్చు... దేవస్థానం భూమి కావచ్చు... గుట్ట కావచ్చు... మాన్యం కావచ్చు... అభయారణ్యం కావచ్చు... ఆఖరికి కొండలు కూడా కావచ్చు... అన్నింటి దగ్గరా మట్టి తవ్వకాలే కనిపిస్తాయి. తెలియని వారికి ఇదంతా చూస్తే... 'ఎక్కడ చూసినా ఏవో నిర్మాణ పనులు జరుగుతున్నాయే!' అనిపిస్తుంది. కానీ విషయం తెలుసుకుంటే అర్థమవుతుంది... 'ఇదంతా భారీ అక్రమ వ్యాపారం' అని!

**మట్టి మాఫియా విశ్వరూపం అని!! వైసీపీ నేతలే పరోక్షంగా ఈ మట్టిని భోంచేస్తున్నారని!!!**

**ఇలా సాగుతున్న ఈ అక్రమ మట్టి వ్యాపారం విలువ ఎంతో తెలుసా?**

**ఏకంగా ఆరు వేల కోట్ల రూపాయలకు తక్కువగా ఉండదని అంచనా!**

**ఇందువల్ల ప్రభుత్వ ఖజానాకు ఎంత మేరకు గండి పడుతోందో తెలుసా?**

**దాదాపు రెండున్నర వేల కోట్ల రూపాయల సీనరేజి పన్ను ఆదాయమని అంచనా!**

**రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఇలా అక్రమంగా తవ్వేసిన మట్టి పరిమాణం ఎంతో తెలుసా?**

**లక్షలాది, కోట్లాది ఘనపు మీటర్లు ఉంటుందని అంచనా!**

**అంతటా ఆరగింపే...**

ఇక్కడా అక్కడా అని కాదు... రాష్ట్రంలో ఎక్కడ చూసినా మట్టిని ఆరగిస్తున్న అక్రమ నేతల ఆగడాలే కనిపిస్తున్నాయి. మచ్చుకి చూస్తే... కృష్ణా జిల్లా పోలవరం గట్టు, కొత్తూరు తాడేపల్లి భూములు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలు, పశ్చిమ గోదావరి జిల్లా నారప్ప చెరువు, అనంతపురం జిల్లా చెన్నకేశవస్వామి ఆలయ మాన్యం, అమరావతి రోడ్లు, కర్నూలు జిల్లా జగన్నాథ గట్టు, ప్రకాశం జిల్లా యరజర్ల, మర్లపాడు కొండలు, కాకినాడ జిల్లా రామేశ్వరం మెట్ట... ఇలా అనేక చోట్ల ప్రకృతి వనరులను... తవ్వి పోస్తున్నారు. తరలించుకు పోతున్నారు. అమ్ముకుంటున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు. కళ్లెదుటే బాహాటంగా దోచుకు తింటున్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నేతల ఆధ్వర్యంలోనే ఇదంతా సాగుతోందనేది బహిరంగ రహస్యమే. అయితే ఎవరి పేరూ బయటకి కనిపించదు. బినామీ వ్యక్తులే ఇదంతా నడిపిస్తూ ఉంటారు. వాళ్ల దగ్గర ఏవేవో అనుమతి పత్రాలు కూడా ఉంటాయి. అయితే వాటిలో కనిపించే అనుమతుల పరిమితులు వేరు... వాళ్లు తవ్వుకుపోతున్న మట్టి పరిమాణం వాస్తవాలు వేరు. ఉదాహరణకు ఏ చెరువుకో పూడిక తీయించడానికి ఏ రెండు మూడు అడుగు లోతు వరకో అనుమతిని పైకి చూపిస్తారు. కానీ లోపాయికారీగా ఆ చెరువులో 20, 30 అడుగుల లోతు వరకు తవ్వుకుపోతుంటారు. ఫలితంగా రాష్ట్రంలో అనేక చోట్ల పెద్ద పెద్ద లోయల్లాంటి గోతులతో వేలాది ఎకరాల భూములు కనిపిస్తున్నాయి. చెరువు కట్టలు, పంట కాల్వల కట్టలు, సాగునీటి సరఫరా జరిగే గట్లు కూడా ఈ తవ్వకాల వల్ల బలహీనపడుతున్నాయి. మట్టి, గ్రావెల్‌లకు రహదారుల నిర్మాణంలోను, స్థిరాస్తి వెంచర్లలోను, స్థలాల చదును పనులలోను, ఇసుక బట్టీలలోను భారీ గిరాకీ ఉంటుంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా తవ్వి తరలిస్తున్న మట్టి అక్రమ అమ్మకాల ద్వారా వైకాపా నాయకులు, మాఫియా నేతలు రోజుకు లక్షలాది రూపాయలను జేబులో వేసుకుంటున్నారనేది అతిశయోక్తి కానేకాదు.

**నిబంధనలకు నీళ్లు...**

ఏ పోరంబోకు స్థలంలోనో, ప్రభుత్వ భూముల్లోనో, పట్టా భూముల్లోనో మట్టి తవ్వకాలు జరపాలంటే గనుల శాఖ ఉప సంచాలకుని అనుమతి తీసుకోవాలి. ఆయా ప్రాంతాలకు చెందిన తహసీల్దారు కార్యాలయం నుంచి నిరభ్యంతర పత్రం తీసుకొస్తేనే అందుకు అవకాశం ఉంటుంది. ఆ దరఖాస్తుపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆయా ప్రాంతాలు కొన్ని నింబంధనలకు లోబడి మట్టి తవ్వకాలకు అనుకూలమని భావిస్తేనే అనుమతి లభిస్తుంది. పరిమితమైన కొన్ని రోజులకు మాత్రమే ఇచ్చే ఈ పర్మిట్ల ఆధారంగా జరిగే తవ్వకాలకు గాను, ఒక ఘనపు మీటరు మట్టికి రూ.45 సీనరేజి, రూ.45 కన్సిడరేషన్ ఫీజు, సీనరేజిపై 30 శాతం జిల్లా ఖనిజ నిధికి, ఖనిజాన్వేషణ ట్రస్టుకు 2 శాతం, ఆదాయ పన్ను 2 శాతం...ఇలా ప్రభుత్వానికి రూ. 104 వరకు చెల్లించాల్సి ఉంటుంది. పట్టా భూమిలో ఆరు మీటర్ల లోతు వరకే తవ్వాలి. ఆ మట్టిని పొలాల చదునుకు వాడాలి. ప్రభుత్వ అవసరాలకు మట్టి తవ్వాలన్నా అనుమతి పరిమితంగా 90 రోజుల వరకే ఉంటుంది. అదే వ్యాపార అవసరాలకైతే ఈ-వేలంలో పాల్గొని ఐదేళ్ల కాలానికి లీజుకు తీసుకోవచ్చు. అయితే 'వడ్డించే వాడు మనవాడైతే, ఏ పంక్తిలో కూర్చున్నా పరవాలేదు' అనే సామెతలాగా స్వయంగా వైకాపా నేతలే కథ నడిపిస్తున్నప్పుడు, అనుమతులకు కొదవేం ఉంటుంది? ఒకవేళ ఆ అనుమతులను ఉల్లంఘించినా ఢోకా ఏముంటుంది? ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే జరుగుతోంది. నిబంధనలకు నీళ్లొదిలి అక్రమంగా తవ్వుకుపోతున్న ఈ మట్టి మాఫియా ద్వారా అధికారులకు కూడా ముడుపులు ముడుతుంటాయి. అందుకే ఎక్కడా ఎలాంటి తనిఖీలు ఉండవు. అడపా దడపా ఒకటో అరా కేసులు పెట్టినా ఆ తతంగమంతా తూతూ మంత్రమే. ఆ అక్రమ తవ్వకం దారులు మళ్లీ అదే చోట అదే విధంగా యధేచ్ఛగా తవ్వకాలు మొదలెడతారు.

**అక్రమాల అడుగుజాడలివిగో...**

- శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలో అక్కయ్యపాలెం కొండపై కేవలం ఆరు ఎకరాల్లో తవ్వకాలకు అనుమతులు పొంది, ఏకంగా 105 ఎకరాల్లో విస్తరించి ఉన్న మొత్తం కొండను కొల్లగొట్టేశారు. బూర? మండలం కందికొండ దగ్గర ఎర్రమట్టి కోసం 30 అడుగుల లోతు వరకు తవ్వేశారు. అనేక చెట్లను కూల్చేశారు. పాతపట్నంలోని కేజీబీవీ పాఠశాల ఉన్న కొండ ప్రాంగణాన్ని ఖాళీ చేశారు. పార్వతీపురం జిల్లా పీఎన్ బొడ్డవలస సమీపంలో కొండ పోరంబోకును తవ్వేశారు. పలాస కాశీబుగ్గ పట్టణాల్లో తుపాను బాధితుల ఇళ్ల వెనుక కొండను తవ్వేసి లోయగా మార్చేశారు.
- తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రికైతే సొంతింటి కోసం మట్టి తవ్వుకునే వాళ్లు కూడా కప్పం కట్టాల్సిందే. పెద్దాపురం దగర్గ రామేశ్వరం మెట్టలో దళితులకు అసైన్ చేసిన 570 ఎకరాలతో పాటు, మరో 350 ఎకరాల్లోని ఎర్రమట్టి కొండల్ని కొల్లగొట్టారు.
- పోలవరం కుడి, ఎడమ కాల్వల గట్లను ఎడాపెడా తవ్వేశారు. విజయవాడ నుంచి బాపుల పాడు మండలం వరకు 30 కిలోమీటర్ల మేర ఇరవై అడుగుల లోతు తవ్వేస్తున్నారు.
- విజయవాడ శివారు కొత్తూరు తాడేపల్లిలో అసైన్, అటవీ, పోరంబోకు భూములు 150 ఎకరాల్లో కొన్ని మీటర్ల లోతు వరకు మట్టిని తవ్వి తరలించేశారు.
- కొండపల్లి అభయారణ్యంలో దాదాపు రూ. 100 కోట్ల విలువైన గ్రావెల్‌ను తవ్వేశారు.
- ఏలూరు జిల్లా ఉంగుటూరులో 120 ఎకరాల చెరువు నుంచి పూడికతీత పేరుతో వైకాపా నేత ఒకరు ఏకంగా దాదాపు 13 వేల ట్రక్కుల మట్టిని తరలించారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం, విజయనగరం జిల్లా గుట్యాడలో వందలాది చెరువుల్లో అనుమతి లేకుండానే మట్టిని తవ్వేసి తినేశారు.
- తిరుపతి జిల్లా నాయుడు పేట మండలం కోడేరు అడవుల్లోంచి మట్టిని టిప్పర్లతో బహిరంగంగానే తరలించేస్తున్నారు. దుర్గసముద్రం దగ్గర కొండను తొలిచేశారు.
- విజయనగరం జిల్లా తోటపల్లి జలాశయం ప్రధాన కుడి కాల్వ వెంబడి 12.5 మీటర్ల ఎత్తులో ఉండే మట్టి కరకట్టలు చాలా వరకు ఇప్పుడు కనిపించడంలేదు.
- నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో సోమశిల ఉత్తర కాల్వకు పక్కనే గ్రావెల్ తవ్వుకుపోతున్నారు.
- బాపట్ల జిల్లా నగరం మండలం కమ్మవారిపాలెం నుంచి నిజాంపట్నం పాలరేవు వరకు 10 కిలోమీటర్ల మేర మురుగునీటి కాల్వల గట్లను యంత్రాలతో తవ్వేసి మట్టి తరలించారు.
- ప్రకాశం జిల్లా పాత సింగరాయకొండలోని నరసింహస్వామి దేవస్థానానికి చెందిన 50 ఎకరాల్లో 15 మీటర్ల లోతు వరకు ఎర్రమట్టిని తవ్వి తీసుకుపోయారు.
- ఎన్టీఆర్ జిల్లా భీమవరంలోని కొంగర మల్లయ్య దేవస్థానం గుట్టపై 3.82 హెక్టార్లలో తవ్వకాలకు అనుమతి పొంది, కొండ మొత్తం తొలిచేశారు. దీనివల్ల 155 ఎకరాల విస్తీర్ణంలోని కొండ వెను భాగం మొత్తం రూపురేఖలే మారిపోయాయి. విస్సన్నపేట మండలం కొండపర్వలోని మల్లయ్యస్వామి గుట్టపై దేవాలయం, నవగ్రహ మండపం పక్కనే మట్టిని కూడా తవ్వేశారు.

**ఇలా... పట్టి చూస్తే మట్టిని స్వాహా చేస్తున్న మహా మాయగాళ్ల అడుగుజాడలు అడుగడుగునా కనిపిస్తున్నాయి.**

**ఇలాగే కొనసాగితే కొన్నాళ్లకు...**

**కొండలు బోడిగుల్లవుతాయి! మైదానాలు లోయలవుతాయి! భూములు నిలువెత్తు గోతులువుతాయి! పచ్చని పరిసరాలు కనుమరుగవుతాయి!**

**Source : Janasena Astha**



# టీసీ వరుణ్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జనసేన జయభేరి

- ప్రజలతో మమేకమవుతున్న టీసీ వరుణ్
- పూలమాలలు వేసి హారతులు పడుతున్న బిందెల కాలనీ మహిళలు
- మూడేళ్ల చిన్నారి ఆరోగ్యానికి నాది భరోసా అని హామీ
- తల్లిదండ్రుల వేదనకు చలించిపోయిన టి.సి.వరుణ్



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను వివరిస్తూ జనసేన పార్టీని గెలిపించాలని కోరుతూ జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ నిర్వహిస్తున్న జనసేన జయభేరి కార్యక్రమం అటహాసంగా సాగుతోంది. ఆదివారం నగరంలోని 2వ డివిజన్ బిందెల కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టి.సి.వరుణ్ స్థానిక ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. కాలనీ ప్రజలు టి.సి.వరుణ్ కి పూలమాలలు వేసి స్వాగతం పలకగా.. మహిళలు, యువతులు హారతులు పట్టారు. కాలనీలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ జనసేన పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే తమ మూడేళ్ల చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి తల్లిదండ్రులు టీ.సీ.వరుణ్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చలించిపోయిన టీ.సీ.వరుణ్ చిన్నారి ఆరోగ్యానికి నాది భరోసా అంటూ వైద్యం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎక్కడికక్కడ సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కష్టాలను వింటూ మీకు జనసేన అండగా ఉంటుంది. మీ సోదరుడిగా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వరుణ్ కాలనీ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు రొల్ల భాస్కర్, హుస్సేన్, కార్యదర్శులు వడ్డే వెంకటేష్, నెట్టిగంటి హరీష్, నాయకులు మేదర్ వెంకటేష్, రహీం భాష, హిద్దు, నజీమ్, నౌషాద్, సల్మాన్, పిల్లమరి శీన, వీరమహిళలు మంజుల, దోనే సరిత తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు పరామర్శ

**రాజంపేట, (జనస్వరం) :** తిరుపతి కడప హైవేలో నిన్న జరిగిన లారీ, బస్సు రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను రాజంపేట జనసేనపార్టీ నాయకులు అతికారి దినేష్ పరామర్శించి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, పొష్టికాహారం, కిట్లను అందజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన రాజంపేట నియోజకవర్గ జనసైనికుడు ఏనుగుల మల్లి తండ్రి గారైన ఏనుగుల శంకరయ్య తీవ్రంగా గాయపడడంతో అతని కుటుంబ సభ్యులకు రూ.10,000ల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే సిద్దవటం మండలానికి చెందిన బస్సు కండక్టర్ బాల వెంకటేష్ కూడా తీవ్రంగా గాయపడి ఐసియులో ఉన్నారు. అతని కుటుంబ సభ్యులకి కూడా రూ.10,000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కాపునాడు అధ్యక్షులు సింగనమల శ్రీనివాసులు, హేమంత్, అంద్రు, తదితరులు పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ



**సత్తెనపల్లి, (జనస్వరం) :** రాజుపాలెం మండలం ఆదివారం ఉదయం 11 గంటలకు రాజుపాలెం మండల పార్టీ ఆఫీస్ నందు మండల అధ్యక్షుడు తోట నరసయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్రియాశీల సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం సత్తెనపల్లి జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తల కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమా సౌక ర్యాన్ని కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాలుగు మండలాల అధ్యక్షులు రాజు పాలెం మండల అధ్యక్షులు, ముప్పాల మండల అధ్యక్షుడు సిరిగిరి పవన్, సత్తెనపల్లి రూరల్ మం దల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షులు తాడువారి లక్ష్మి శ్రీనివాస్, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, మొక్కపాడు గ్రామ అధ్యక్షులు శీను, రాజుపాలెం గ్రామ అధ్యక్షులు కోటేశ్వరరావు, అనుపాలెం గ్రామ అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శిరుసు వెంకటేష్, పెమ్మా రమేష్, తోట హరిబాబు, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలు ఆళ్ళనానికి పట్టవా!

- మేయర్‌తో సహా ప్రజాప్రతినిధులు అందరూ ఎమ్మెల్యే ఆళ్ళనానికి బానిసలుగా పని చేస్తున్నారు.
- సమస్యలను జనసేన పార్టీ కర్తవ్యంగా తీసుకుంటుంది.
- రోడ్డు సమస్యకు పర్మినెంట్ సొల్యూషన్ చూపాలని డిమాండ్ చేస్తున్నాం.
- 6వ డివిజన్ లో జనసేన పార్టీ నాయకులతో కలిసి రోడ్ల సమస్యలపై నిరసన
- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు



**ఏలూరు, (జనస్వరం) :** నియోజకవర్గంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏలూరు నుండి కైకలూరు రోడ్డు ఫీల్ హౌస్ పేట ఏరియా నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు ఎన్నో సంవత్సరాలుగా చాలాసార్లుగా గోతులమయంగా రోడ్ల మీద వెళ్లే స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. చుట్టు పక్కల వాళ్ళు ఇళ్లల్లో కూడా ఉండలేకపోతున్నాము అని అంటే గతంలో ఈ రోడ్ల మీద ధర్నా చేసినట్లు రెడ్డి అప్పలనాయుడు అన్నారు. అప్పుడు మొక్కుబడిగా ప్యాచ్ వర్క్ లో చేయడం జరిగింది. నిన్న ఇక్కడ స్థానికులు రోడ్డు మీద పడుకొని నిరసన వ్యక్తం చేశారు. అది మా దృష్టికి కూడా వచ్చింది. మనం రోజు చూస్తూనే ఉన్నామని, ఈ ప్రభుత్వం నిద్రపోతూనే ఉంది. ఇక్కడ ఉన్న మున్సిపాల్ అధికారులు కానీ, మేయర్ గాని, వీళ్లందరికీ హెడ్ గా ఉన్నటువంటి ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నానికి ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల అంటే ఆయనకి పట్టవని ఆయన అన్నారు. రోడ్డుపైన నిరసన కార్యక్రమం తెలియజేయడానికి అన్ని డిపార్ట్మెంట్ లకి ప్రజలకు తెలిసే విధంగా ఒక మెసేజ్ పెట్టామని అది తెలిసి హడావుడిగా అర్ధరాత్రి 1:00 సమయంలో మళ్లీ గ్రావెల్ చిప్స్ తీసుకువచ్చి మొక్కుబడిగా వేశారు. మళ్లీ వర్షం పడితే మళ్లీ రెండు రోజుల్లో గోతులు మయంగా అవుతుందన్నారు. దీనిని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అదేవిధంగా ప్రయాణికులు గానీ, వాహనచోదకులు గానీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కానీ నిద్రపోతున్న ఎమ్మెల్యేకి ఇదేమి తెలియట్లేదని, ఎంతగా మేము నిరసన వ్యక్తం చేస్తున్న సమస్యలు ఉన్నాయని వ్యక్తం చేస్తున్న గానీ మేయర్ కానీ ఎమ్మెల్యే కానీ పాలకవర్గంలో కార్పొరేటర్స్ ఉన్నారో వాళ్లందరు కూడా ఊరికే బానిసలు లాగా ఉన్నారని తెలిపారు. ఈ రోడ్డులను పూర్తిస్థాయి నిర్మాణం చేయాల్సిందిగా జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, టౌన్ సెక్రటరీ సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్ తేజ్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోస పర్తి రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిత్తిరి శివ, కోలా శివ, బుద్ద నాగేశ్వరరావు, బొండా రాము, సురేష్, తగ్గంగి హరీష్, పైడి లక్ష్మణ రావు, జనపరెడ్డి ప్రవీణ్ తేజ, వల్లూరి రమేష్, పండు, నాని, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారీస్వరం

## మార్పు కోసం జనసేన

ఇల్లెమో దూరం అసలే చీకటి గాఢాంధకారం, చేతిలో దీపం లేదు కానీ గుండెలు నిండా ధైర్యం ఉంది అంటూ తాను గొంతు ఎత్తితే ఒక దేశపు జెండాకు ఉన్నంత పొగరు ఉందని చేగువేరా ఆదర్శంగా సమాజంలో పెరిగిపోతున్న అసమానతలు, దిగజారిపోతున్న ప్రజా స్వామ్య విలువలు చూసి విసుగెత్తి మండే గుండెల పోరాట స్ఫూర్తితో ప్రశ్నించేతత్వాన్ని యువతలో, సమాజంలోమార్పే సంకల్పంగా మొదలైంది ఒక మహా యజ్ఞం "జనసేన" పార్టీ.

25 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఆలోచనల సమాహారంతో, సిద్ధాంతాలతో రాజకీయం చేయడం కోసం ఉద్భవించింది. ఊహల జగతిలో విహరించే యువతను జాగృతం చేసి వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలపై, లోపాలను ప్రశ్నించే దిశగా ఒక జ్వాల యువత గుండెల్లో ప్రజ్వరిల్లేలా చేసింది.

మనుషుల్ని విభజించే ఇనుప తెరల్ని త్రుంచి వేసి, దళిత జీవుల మొరల్ని అధికార పీఠాలకు వినిపించేలా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ తరగని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ, నిరుపేదల ఆశా కిరణంలా, సమస్య అనగానే గుర్తొచ్చే వేదికగా నిలిచింది.

సముద్రం ఒకరి కాలి కింద కూర్చోదు ,పర్వతం ఒకడికి వంగి సలాం చేయదు అని గుంటూరు శేషేంద్ర శర్మ గారు చెప్పినట్లు 9 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడి రాజకీయ చదరంగంలో ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ప్రత్యర్ధులపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తే వాటి మార్గాలను కూడా కనుగొనలేము.

ఓటు అనే బోటు మీద పయనిస్తున్న ప్రజాస్వామ్యం నోటు అనే తుఫాను ధాటికి సంద్రంలో మునిగిపోతున్న నేటి రాజకీయ వ్యవస్థలో నిస్వార్ధ రాజకీయం, జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేస్తూ రాజకీయాల్లో సామాన్యుడి భాగస్వామ్యం అని నిరూపించి సిద్ధాంత ఆయు ధాలుగా అవినీతి రాజకీయ వ్యవస్థపై అలుపెరగని పోరాటం చేస్తోంది.

కన్నీటితో ఇరుక్కున్న మానవ సమాజాల మధ్య కులాలను కలిపే ఆలోచనా విధానంతో వెయ్యి జ్యోతుల్ని భుజం తడుతూ కదిలించిన గాలి కెరటంలా రెపరెపలాడుతున్న జాతీయ జెండా స్ఫూర్తితో జాతీయ వాద భావనలను అణువణువున నింపుకుంటూ వేల గొంతుకలతో కలిసి చిరు ఆశాదీపమై నిండు కలల జగత్తును మేల్కొల్పుతుంది.

అవినీతి తిమింగలాల విహారం చేస్తున్న సముద్రమనే నా దేశంలో జీవితమనే విశాల జైలులో బేడీలతో బంధించి ఉన్న హస్తాన్ని తెంచుకొని తరతరాలుగా బానిసత్వ సంకెళ్ళతో బందీగా ఉన్న ప్రజాస్వామిక వ్యవస్థను, సామాజిక పరిస్థితులను విముక్తి చేయడానికి నలుదిక్కులా ముసిరి విసిరే నవ యువ పవనాలతో పోరాడుతోంది గొంతెత్తి కేకలు వేస్తూ భావితరాల భవిష్యత్తు కోసం పూల బాట.

దశాబ్దాలుగా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న నాయకుల మధ్య తనకంటూ ప్రత్యేకమైన స్థానం దక్కించుకుని, ప్రత్యర్ధుల కుట్రలు, కుతంత్రాలతో వారు చేస్తున్న రాజకీయాలను ఎదుర్కొంటూ, కొంత మందికి కొమ్ము కాస్తున్న మీడియా వ్యవస్థను ఎదిరించి తన జనసైనికులే మీడియా గా మారి జనసేవ ధ్యేయంగా, ప్రజా క్షేత్రంలో ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతు జనసేన ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టాలని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే స్థానం దక్కించుకుని రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తు పోరాడుతుంది.. పోరాడుతూనే ఉంటుంది..

– నారీస్వరం

(మొదటి పేజీ తరువాయి)

## వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలి

నీరు ఉప్పొంగడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జనసేన నాయకులు, శ్రేణులు బాధిత ప్రజలకు అవసరమైన సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలన్నారు.

### మహిళలు... బాలికల అదృశ్యంపై
## జగన్ సర్కార్ ఇప్పుడేం చెబుతుంది?

జగన్ సర్కార్ తప్పుబడుతుందా? ఆ లెక్కలను విమర్శిస్తూ ఫ్యాక్ట్ చెక్ ద్వారా ఏమైనా చెబుతుందా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు, బాలికల అదృశ్యం సమస్య ఎంత తీవ్రంగా ఉందో పవన్ కళ్యాణ్ గ్రహించారు. కాబట్టే ఆ తీవ్రతను గణాంకాల ఆధారంగా తెలియచేస్తూ పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. వాస్తవాలను అంగీకరించలేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉంది. కాబట్టే అనుచిత వ్యాఖ్యానాలు చేస్తూ, ప్రశ్నిస్తే వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ సభ్యత మరచిపోయి ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం బాలికలు, మహిళల రక్షణపై దృష్టిపెడితే మంచిదన్నారు.

## రోడ్లు మరమ్మత్తులు చేయాలి
### జోరు వర్షంలో మోకాళ్ళ మీద నిరసన




**గుడివాడ (జనస్వరం) :** కృష్ణా జిల్లా గుడివాడ పట్టణ స్థానిక గుడివాడ కంకి పాడు రోడ్లో కల్వర్టు స్లాబ్‌కి పెద్ద గుంట పడటంతో అటుగా వెళ్తున్నా వాహనాలు ఆ గుంటలో పడి అదుపుతప్పి పడిపోవడంతో ఆ గుంత దగ్గర డేంజర్ బోర్డు పెట్టి వాహనదారులను దారి మళ్లించడంతో అక్కడ ఉన్న ప్రజలు జనసైనికులను అభినందించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్కే) మాట్లాడుతూ మూడు రోజుల నుంచి గుడివాడ కంకిపాడు రోడ్డు మార్గాన కల్వర్టు పైపు పగిలిపోవడంతో వెళ్తున్న వాహనదారులు ప్రమాద బారిన పడుతున్నారని ప్రభుత్వ అధికారులు వస్తున్నారు చూస్తున్నారు గాని కనీస బాధ్యతగా మరమ్మతులు చేయకపోవడం చాలా దౌర్భాగ్యమని ఒక వాహనదారుడు ఆ గుంటలో పడి ఏదైనా జరిగితే ఆ కుటుంబ సభ్యులంతా వీధిన పడతారని ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని మేము కట్టే ప్రతి పైసా పన్నుల ద్వారా మీకు జీతాలు ఇస్తుంటే మీరు నిమ్మకు నీరెత్తినట్టు గుడివాడ పట్టణ మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎవరో రావాలి ఏదో చేయాలని కాకుండా సమాజానికి మా వంతు సహాయంగా కృషి చేయాలని ఆలోచనతో వాహనదారులు ఇబ్బంది పడకుండా ప్రమాద సూచిక ఏర్పాటు చేయడం జరిగిందని, గుడివాడ కంకిపాడు రోడ్డు ఎప్పుడు రద్దీగా ఉండే ప్రదేశం కాబట్టి మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేసి ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, దివిలి సురేష్, గంట అంజి, పందేళ్ళ శీను, చరణ్ తేజ్, జన సైనికులు పాల్గొన్నారు.

## బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో 36 ఎకరాల గోల్మాల్

**బొబ్బిలి (జనస్వరం) :** బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో సత్య బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 36 ఎకరాలు కేటాయింపుపై జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు ప్రశ్నించారు..?? కనీసం 5 లక్షల టర్నోవర్ కూడా లేని ఒక స్టైక్ ఆఫ్ కంపెనీకి, 36 ఎకరాలు ఎలా కేటాయించారో గ్రోత్ సెంటర్ అధికారులు, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రజలకు సమాధానం చెప్పాలని మీడియా ముఖంగా డిమాండ్ చేశారు..! మొన్న ఈ 36 ఎకరాల విలువైన భూమి కోసమేనా అకస్మాత్తుగా స్థానిక ఎమ్మెల్యేకి కూడా చెప్పకుండా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌కి వచ్చావ్? ఒక స్టైక్ ఆఫ్ కంపెనీకి ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా ఏపీఐఐసీ ద్వారా 36 ఎకరాల మా బొబ్బిలి భూమిని ఎలా అప్పనంగా ఇచ్చేస్తారని జనసేన నాయకులు బాబు పాలూరు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, వీరమహిళలు రమ్య, కమలిక, జనసేన నాయకులు కిరణ్, పల్లెం రాజా, చీమల సతీష్, హరిచరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.




# నీటి తటాకాలు.. బురద రోడ్లు.. అస్తవ్యస్తంగా జగనన్న కాలనీలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్శన కార్యక్రమం జరిగింది. తాడికొండ నియోజకవర్గ కేంద్రంలో నీటి మడుగు మధ్య ఉన్న జగనన్న కాలనీ చిత్రాలను బంధించి సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. నయూబ్ కమాల్ ఆయనతో పాటు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగిన కార్య క్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచన మేరకు తెనాలి నియోజకవర్గం సిరిపురం, తెనాలి శివారు గోలిడొంకల్లోని జగనన్న కాలనీల్లో దుస్థితి ని స్థానిక నాయకులు చిత్రించారు. రాష్ట్ర సంయుక్త కార్య దర్శి బండారు రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి నియోజకవర్గం, దుగ్గిరాల మండలం పెద్దకొండూరు శివార్లలో మూడేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన జగనన్న కాలనీలో వర్షాలకు బురదమయంగా మారిన రోడ్లను నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసైనికులు కళ్లకు కట్టారు. నరసాపురం పట్టణ పరిధిలో రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ జగనన్న కాలనీల దుస్థితిని ఎండగట్టారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పార్టీ శ్రేణులు జగనన్న కాలనీల పేరిట జరిగిన మోసాన్ని సామాజిక మాధ్యమాల్లో ఉంచారు.

**ప్రకాశం జిల్లా వ్యాప్తంగా....**

ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న జగనన్న కాలనీలను జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో నిర్వహించారు, కొత్తపట్నం మండలంలోని జగనన్న కాలనీని రియాజ్ పార్టీ శ్రేణులతో కలసి వెళ్లి పరిశీలించారు. పర్చూరు నియోజకవర్గం, చిన్న గంజాం మండల కేంద్రంలోని జగనన్న కాలనీ దుస్థితిపై పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ వివరించారు. గిద్దలూరు, దర్శి నియోజకవర్గాల్లో సంధార్దులు బొటుకు రమేష్, బెల్లకొండ సాయి బాబు, సంతనూతలపాడు. నియోజకవర్గం మద్దిపాడు మండలలో పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణల ఆధ్వర్యంలో జగనన్న కాలనీల మోసాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా ఎండగట్టారు.

**నెల్లూరు జిల్లాలో..**

నెల్లూరు నగర పరిధిలో జగనన్న కాలనీల్లో కనీస మౌలిక వసతులు లేక పడుతున్న ఇబ్బందులను ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మను క్రాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వీడియోలు, ఫోటోలు చిత్రించి డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలంలో బొట్చేపల్లి సురేష్, సూళ్లూరుపేటలో ఉయ్యాల ప్రవీణ్, ఆత్మకూరు నియోజకవర్గంలో నలిశెట్టి శ్రీధర్ తదితరుల ఆధ్వర్యంలో అన్ని మండలాల పరిధిలో నీట మునిగిన జగనన్న కాలనీలను, మొండి గోడలు, పునాదులు దాటని నిర్మాణాలను సామాజిక మాధ్యమాల్లో ఉంచారు.

**రాయలసీమ జిల్లాల్లో పునాదుల్లోనే...**

ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగానూ జనసేన శ్రేణులు జగనన్న కాలనీల సందర్శన కార్యక్రమం చేపట్టాయి. తిరుపతి నగర వాసులకు పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో ఇచ్చిన జగనన్న కాలనీ దుస్థితిని తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పరిశీలించాయి. వైసీపీ ఎర్ర మట్టి అక్రమ మైనింగ్ కోసమే జనావాసాలకు పనికిరాని చోట లేఅవుట్లు వేశారన్నారు. శ్రీకాళహస్తి పట్టణ సమీపంలోని రాజీవ్ నగర్ జగనన్న కాలనీని ఇంచార్జ్ వినూత కోట సందర్శించి బురద రోడ్లను సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. మదనపల్లి, చంద్రగిరి, గంగాధర నెల్లూరు తదితర నియోజకవర్గాల్లోనూ జనసేన శ్రేణులు జగనన్న కాలనీల మోసంపై డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించాయి. మదనపల్లిలో జగనన్న కాలనీ స్విమ్మింగ్ పూల్‌ని తలపించింది.

**ఉమ్మడి కడప జిల్లా..**

రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని బుడుగుంటపల్లి గ్రామంలోని జగనన్న కాలనీని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ఇంచార్జ్ బోనాసి వెంకట సుబ్బయ్యల ఆధ్వర్యంలో సందర్శించారు. 1966 మంది లబ్దిదారులకు ఇళ్లు మంజూరు చేస్తే అందులో కేవలం 250 ఇళ్లు మాత్రమే పాక్షికంగా నిర్మాణం పూర్తయ్యాయి. రహదారుల మధ్య ఉన్న పెద్ద పెద్ద గోతుల్లో దిగి జనసేన నాయకులు తీసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రాజంపేట, కడప, రాయచోటి తదితర నియోజకవర్గాల్లోనూ జనసేన శ్రేణులు జగనన్న కాలనీలు అస్తవ్యస్తంగా వైనాన్ని ఎండగట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పేద ప్రజలను కన్నీరు పెట్టిస్తున్న జగనన్న కాలనీలను జనసేన శ్రేణులు సందర్శించారు. జగన్నాథ గట్టు ప్రాంతంలో ఒక్క ఇల్లు కూడా నిర్మాణం పూర్తి చేసుకోని జగనన్న కాలనీ వద్ద పాణ్యం ఇంఛార్జ్ చింతా సురేష్ ఆధ్వర్యంలో వీడియోల్లో – బంధించి సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతపురం రూరల్ మండలం, కొమిడి గ్రామంలో జగనన్న కాలనీలోని అస్తవ్యస్త పరిస్థితులను ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి. వరుణ్ ఆధ్వర్యంలో ప్రపంచం దృష్టికి తీసుకువచ్చాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భవాని రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని పోతులకుంట లేఅవుట్ వద్ద పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ శ్రేణులు జగనన్న కాలనీల వైఫల్యాన్ని ఎండగట్టాయి.

**నీటి గుంతల మధ్య గుంకలం లేఅవుట్...**

ఉమ్మడి విజయనగరం జిల్లాలో జగనన్న కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. చాలా చోట్ల పొలాల మధ్య స్థలాలు కేటాయించడంతో ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగాయి. కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారులు, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అన్ని చోట్ల ఇళ్లు పునాదుల స్థాయి దాటలేదు. రాష్ట్రంలోనే అతి పెద్ద లేఅవుట్లలో ఒకటైన గుంకలంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి పర్యటించారు. స్థలాలు కేటాయించి మూడేళ్లు గడిచినా రెండింతల నిర్మాణాలు కూడా పూర్తికాలేదు. చిన్నపాటి వర్షానికే లేఅవుట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. గతేడాది ఈ లేఅవుట్‌ను పవన్ కల్యాణ్ పరిశీలించిన సంగతి విదితమే. నెలిమర్ల, గజపతినగరం నియోజకవర్గాల్లో లోకం మాధవి, మద్రాపు సురేష్ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలను పరిశీలించారు. లేఅవుట్లకు వెళ్ల రోడ్లలో గ్రావెల్ రోడ్లు వేసి వదిలేయడంతో చినుకు పడితే బురదమయంగా మారిపోతున్నాయి. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేందుకు లబ్దిదారులు ముందుకు రాకపోవడంతో పునాదుల స్థాయిలోనే పనులు ఆగిపోయాయి. బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

**చెరువుల్లా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జగనన్న కాలనీలు..**

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పలుచోట్ల జగనన్న కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. ఇచ్ఛాపురం, ఎచ్చెర్ల, పాతపట్నం, అమదాలవలస, టెక్కలి, పాలకొండ, రాజాం, నరసన్నపేట నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల కోసం ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తున్నామని వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది. గ్రామాలకు దూరంగా.. లోతట్టు ప్రాంతాల్లో, నది ఒడ్డున కాలనీలకు స్థలాలు కేటాయించారు. కనీస స్థాయిలో రోడ్లు, తాగునీటి తదితర మౌలిక వసతులు కల్పించడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీలు జలమయమయ్యాయి. దీంతో లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. పార్టీ నేతలు దాసరి రాజు, విశ్వక్షన్, గేదెల చైతన్య, పిడాడ రామ్మోహన్, కణితి కిరణ్, గర్భాన సత్తిబాబు, ఎన్ని రాజు తదితరులు ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

**విశాఖ జిల్లాలో మునిగిన పునాదుల మధ్య..**

ఉమ్మడి విశాఖ జిల్లాలో జగనన్న కాలనీలు పెద్ద పెద్ద చెరువులను తలపిస్తున్నాయి. చెరువులో ఇళ్లు కట్టుకుంటున్నారా? అన్నట్లు కొన్ని చోట్ల దృశ్యాలు దర్శనమిచ్చాయి. గ్రామాలకు దూరంగా లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించడంతో ఈ దుస్థితి నెలకొంది. చాలా చోట్ల వర్షపు నీరు ఇళ్ల నిర్మాణాల్లోకి చేరింది. పునాదులు నీట మునిగాయి. భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండంలోని తంగుడుబిల్లి లేఅవుట్ ను నియోజకవర్గ ఇంఛార్జ్ పంచకర్ల సందీప్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంఛార్జ్ ఉషాకిరణ్ ఆధ్వర్యంలో జనసైనికులు, వీరమహిళలు సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు లేఅవుట్ పూర్తిగా జలమయమైంది. లేఅవుట్ పక్కనున్న కొండ పైనుంచి వచ్చిన వరద నీరు కాలనీని ముంచెత్తింది. వరద ఉధృతికి ఇళ్ల నిర్మాణాల కోసం వేసిన పునాదుల కింద ఉన్న మట్టి కొట్టుకుపోయింది. అనకాపల్లి, నర్సీపట్నం నియోజకవర్గాల్లో పరుచూరి భాస్కరరావు, సూర్యచంద్ర ఆధ్వర్యంలో జగనన్న కాలనీలను సందర్శించి... కాలనీల పరిస్థితిని సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోల రూపంలో పోస్టు చేశారు.




సమస్యల మీద ప్రశ్నలు వేస్తే, వ్యక్తిగత ధూషణలకు దిగుతున్న వైఎస్సార్‌సీపీ బాస్!




'వాలంటీర్, సాక్షి పేపర్ చదువుతున్నాడా, లేదా' అని నిఘా పెట్టిన జగన్ టీం!

# సర్వేపల్లి నియోజకవర్గంలో 'జనం కోసం - జనసేన'

**సర్వేపల్లి, (జనస్వరం) :** నియోజకవర్గంలోని మనుబోలు మండలం బద్దేవోలు రోడ్డు సంగమేశ్వర స్వామి కాలనీ నందు 31వరోజు ఆదివారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు నిర్వహించారు. జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేశారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకి ఏమి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడు. రాష్ట్ర ప్రజలకు కూడా అర్థం కాని స్థితిలో ఉన్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ భారతదేశంలోని 29 రాష్ట్రాలలో రాజధాని లేని రాష్ట్రం, కంపెనీలు ఏర్పడని రాష్ట్రం,



ఉద్యోగ అవకాశాలు లేక యువత అల్లాడిపోతున్న రాష్ట్రం, పథకాల పేరుతో ఓట్ల రూపాయలు అవినీతి జరుగుతున్న రాష్ట్రం ప్రజా నాయకులు అని చెప్పుకొని ప్రజల చేత ఓట్లు ఇచ్చుకొని ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులు బూతులు మాట్లాడుతున్నటువంటి రాష్ట్రం మన రాష్ట్రం అని తెలిపారు. గంజాయి స్మగ్లింగ్లో ముందుండే రాష్ట్రం కోట్ల రూపాయల గ్రాఫిల్ మాఫియా జరుగుతున్న రాష్ట్రం ఇసుక మాఫియా జరుగుతున్న రాష్ట్రం ల్యాండ్ మాఫియా జరుగుతున్న రాష్ట్రం మన రాష్ట్రం మొదటి వరుసలో ఉండటానికి గల కారణం ఒక అవినీతిపరుడుని ప్రజలు ఎన్నుకొని ముఖ్యమంత్రి చేయడమే కాబట్టి ఇకనైనా రాష్ట్ర ప్రజలు కళ్ళు తెరిచి నీతి నిజాయితీగల నాయకుడిని ఎన్నుకుంటారని, రాబోయే 2024 లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన సారథ్యంలో రాష్ట్రం బాగుంటుందని రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాజధాని నిర్మాణం జరుగుతుందని, యువత భవిష్యత్తు బాగుంటుందని, మేమందరము ఆశిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నాం. ప్రజలు కూడా ఒక్క క్షణం ఆలోచించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనుబోలు మండల అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు జాకీర్, ఖాదర్ వల్లి, కోటి, సుధాకర్, సుబ్రహ్మణ్యం, వెంకయ్య, శ్రీహరి, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో జనం కోసం జనసేన



**కావలి, (జనస్వరం) :** కావలి నియోజకవర్గ ఇంచార్జి అలహరి సుధాకర్, కావలి జిల్లా ప్రధాన కార్యదర్శి సమన్ను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా, కావలి పట్టణ 38వ వార్డు ఇంచార్జీ మన్నేపల్లి రిషి కేశ్ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం పట్టణంలో ప్రతీ వార్డుకు ఇంటి ఇంటికీ వెళ్ళే కార్యక్రమంలో భాగంగా 32వ వార్డులో ఘనంగా నిర్వహించిన తరువాత 38వ వార్డు వైకుంఠపురంలో పతీ ఇంటికి వెళ్ళి పాంప్లేట్స్ ఇచ్చి జనసేన గాజు గ్లాసు గుర్తుకు కావలిలో ఓటువేసి పవన్ కళ్యాణ్ని సీఎం చేసుకుందామని విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన ఉందని రెండు పార్టీలు మాకు ఒరగబెట్టింది ఏమీ లేదు ఈ సారి తప్పక పవన్ కళ్యాణ్ పార్టీ గాజు గ్లాసుకే ఓటు వేస్తామని చెప్పారని" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో చేరికలు

**బొబ్బిలి (జనస్వరం) :** రామభద్రపురం మండలం, అప్పలరాజుపేట గ్రామం నుంచి మన వీరమహిళ బంటుపల్లి దివ్య ఆధ్వర్యంలో కొంతమంది యువత మన బొబ్బిలి జనసైనికుల నిలయంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ భావజాలం నచ్చి పార్టీలో చేరారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి (కార్యక్రమాల నిర్వహణ విభాగం) బాబు పాలూరు గ్రామ యువతకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, రామభద్రపురం యువ నాయకులు మహంతి ధనుంజయ, బంటుపల్లి శంకర్, రమేష్, అప్పలరాజుపేట జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిరసనకు అధికారులు స్పందన

**పెందుర్తి (జనస్వరం) :** రోడ్డుపై నీరు నిలవకుండా చేయమని చేసిన జనసేన నిరసనకు స్పందించిన ప్రభుత్వ అధికారులు, జోనల్ కమిషనర్ నాయుడుతో జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్దన్ శ్రీకాంత్ మాట్లాడారు. రోడ్లు చెరువు తెరిపిస్తున్నాయని, దీనివల సుమారు 40 గ్రామాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సమస్య పరిష్కారం చూపాలని కోరారు.



## ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని ఇవ్వాలి

### జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిరసన

**పెందుర్తి, (జనస్వరం) :** స్థానిక 88వ వార్డు నరవ నుండి కొత్తపాలెం వెళ్లే రహదారి చర్చి వద్ద గెడ్డ వాగును ఆక్రమణ చేయడం వల్ల రోడ్డుపై నీరు చేరి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని జనసేనపార్టీ వారి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. స్థానిక నాయకులు వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ ప్రాంతం లోతట్టు ప్రాంతంగా ఉంటుందని పైనుంచి నీరు కిందికి వెళ్లడానికి గెడ్డవాగు ఉండేదని ఇప్పుడు భవన నిర్మాణాలు లేఔట్ లు డెవలప్ చేయడం వల్ల కొంత మంది ఆక్రమదారులు గెడ్డవాగును మూసి వేయడం వల్ల నీరు రోడ్డుపై నిలువ ఏర్పడి చెరువుని తెలిపిస్తుందని, ఈ రహదారి సబ్బవరం మండల ప్రజలకు సుమారు నరవ పరిసర 16 గ్రామ ప్రజలకు గోపాలపట్నం వెళ్ళడానికి ప్రధానమైన రహదారి ఇటువంటి రహదారిపై నీరు చేరడం వల్ల వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురై ప్రమాదాలకు కూడా జరుగు



తున్నాయని తెలిపారు. ఈ గెడ్డ వాగు ఆక్రమదారులకు స్థానిక వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు తోడ్పాటు ఇవ్వడం వల్ల ఈ రోడ్డుకి ఈ దుస్థితి ఏర్పడ్డదని, వెంటనే ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ చొరవ తీసుకొని ప్రజలకు సురక్షితమైన రహదారిని ఏర్పాటు చేయాలని, లేనియెడల భవిష్యత్తులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరింత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలాగా నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర శాస్త్రి, ప్రవీణ్, రాము, అప్పలరాజు, శివ, అప్పలనాయుడు, తేజ, ప్రసాద్, జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆమంచి స్వాములకు ఘన స్వాగతం

సర్వేపల్లి (జనస్వరం) : సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో కలిసి బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆమంచి స్వాములుకి శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కాపునాడు అధ్యక్షుడిగా ఎన్నో సేవలందించి ఒక మంచి వ్యక్తిగా పేరుపొందిన ఆమంచి స్వాములు వైసీపీలో ఉంది అక్కడ సిద్ధాంతాలు నచ్చక రాష్ట్రం అభివృద్ధి లేకపోవడం, అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చూస్తూ ఉండలేక మార్పు కోసం వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఆయనతో ఆయనకున్న మంచి సంబంధాలు, అదే విధంగా రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పవ



న్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో ఇటీవల చేరారు. జనసేన సిద్ధాంతాలు నచ్చి ఒక బలమైన నాయకుడిగా ఉన్నటువంటి చీరాల నియోజకవర్గ నాయకులు, కాపు ఉద్యమ నేత ఆమంచి స్వాములు జనసేన పార్టీలో పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన తర్వాత మొదటిసారిగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సైదాపురం మండలం కలిచేడు గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమానికి రావడంతో ఆమంచి శ్రీరాములుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున్, శ్రీహరి, సందీప్, వంశి, సాయి పాల్గొన్నారు.

## జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకో..!




**అనంతపురం (జనస్వరం) :** జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ వైసీపీ జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఇలాగే మాట్లాడితే తనను పిచ్చి హాస్పిటల్లో చేర్పించాల్సి వస్తుందని జోగి రమేష్ ఒక చిల్లర వెధవని తీవ్రంగా మండిపడ్డారు. అలాగే సీఎం జగన్ ముందు మన రాజధాని ఏదో అది చెప్పాలని అలాగే జబర్దస్త్ రోజాను చూసి మహిళా లోకం సిగ్గుపడు తుందని ఆరోపించారు.

## క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ కిట్స్ పంపిణీ



**పాలకొండ (జనస్వరం) :** స్థానిక జనసేన పార్టీ ఆఫీస్లో క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ మేరకు గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ "ప్రతి ఒక్క క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను, పవన్ కళ్యాణ్ చేసే కార్యక్రమాలను ప్రజల వద్దకు వెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి" అని ఆయన చెప్పారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి ప్రాణాలు పణంగా పెట్టి కృషి చేసే కార్యకర్తలకు ఆకస్మిక మరణం జరిగినా, ఏదైనా ప్రమాదం జరిగినా వారి కుటుంబానికి ఇన్స్యూరెన్స్ అందించి భరోసా కల్పిస్తుంది ఈ 'క్రియాశీలక సభ్యత్వం', ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 5 లక్షల రూపాయల భీమా కుటుంబ సభ్యులకు అందించి ఆదుకుంటారు. ఏదైనా ప్రమాదం జరిగితే రూ.50,000 ఆరోగ్య భీమా అందిస్తారు. జనసైనికులు, వీరమహిళలు మన క్షేమం కాంక్షించే జనసేనాని ఆలోచనను అందుకొని ఆ దిశగా అడుగులు వేయాలని ప్రియమైన జనసైన్యం కోసం "క్రియాశీలక సభ్యత్వం". ఈ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారు ప్రజల్లోకి వెళ్లి జనసేన పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలు వివరిస్తూ జనసేన పార్టీ బలోపేతానికి మీ వంతు భాధ్యత నిర్వహించాలని, రాబోయే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు హక్కును వేసి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రి చేయాలని తెలియజేసారు.

## పెందుర్తిలో జనసేన జెండా ఎగరవేయడం ఖాయం

### మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

**పెందుర్తి (జనస్వరం) :** ఈనెల 20న జనసేన పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును పరవాడ మండలం పరవాడ వెన్నెలపాలెం తానం గ్రామాలకు చెందిన జనసైనికులు పెందుర్తి జనసేన నాయకురాలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీలో తాను చేరినప్పటి నుండి పెందుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి జనసైనికులు వందలాదిగా వచ్చి తనను కలవడం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం అనిపిస్తుందన్నారు. తాను జనసేన పార్టీలో చేరిన రోజు నుండి ఒక జనసైనికుడిగా మారిపోయానని భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ ను సీఎం చేయడానికి ప్రతి జన సైనికుడు వీర మహిళా శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గొన్న రమాదేవి మాట్లాడుతూ గ్రామ గ్రామాన జనసేన కార్యకర్తలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు వారిని నడిపించే నాయకుడు లేక అయోమయ స్థితిలో ఉండి పోయారని ఇప్పుడు పంచకర్ల రమేష్ బాబు చేరికతో జనసేన పార్టీ శ్రేణులలో ఒక కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా జనసైనికులను ఆయనకు పరిచయం చేశారు.



# జనసైనికుడి మృతికి న్యాయం జరగాలి

## కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళిన రామ్మోహన్



**ఆముదాలవలస (జనస్వరం) :** విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం తో జనసేన నాయకుడు గొర్లె వసంత కుమార్ చనిపోయిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ప్రమాదానికి కారకులైన విద్యుత్ అధికారులు పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. అలాగే ఆ కుటుంబానికి జరిగిన నష్టాని కి పరిహారంగా రూ.50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే ఈ సంఘటన పైన ఎంక్వ యిరీ వేసినట్లు తెలిపారు. ఈ సంఘటనకు కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలని రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు యలకల రమణ, పైడి మురళీమోహన్, కొత్తకోట నాగేంద్ర నియోజకవర్గ నాయకులు కొంచాడ సూర్య, మురిపాక రాజశేఖర్, ఎచ్చర్ల కిషోర్ కుమార్ జనసైనికులు పాల్గొన్నారు.

# రోడ్డు వేయండి సారూ..!

## జనసేన నాయకుల పాలకొల్లు డిమాండ్



**పాలకొల్లు (జనస్వరం) :** స్థానికంగా ఎనిమిదో వార్డులో జరిగిన సంఘటనకు పట్టణ జనసేన వెంటనే స్పందించింది. స్కూలు పిల్లలను తీసుకువెళుతున్న భారతీయ విద్యా భవన్ స్కూల్ బస్సు ఎనిమిదో వార్డు నుంచి బైపాస్ రోడ్డుకి చేరుకునే మార్గంలో సరైన రోడ్డు మార్గం లేకపోవడం తోవ్విన కచ్చా డ్రైన్ వలన స్కూలు బస్సు ఒక పక్కకు ఒరిగిపోయి త్రుటిలో ప్రమాదం తప్పింది. బస్సులో విద్యార్థులకు పెనుప్రమాదం తప్పింది. ఉన్న పిల్లలందరూ కూడా భయభ్రాంతులకు గురైయ్యారు. ఈ రోడ్డును వెంటనే బాగుచేయ్యక పోతే జన సేన నాయకులు అందరూ ఆ ప్రాంతానికి చేరుకుని స్థానికుల సహకారంతో శ్రమధానం చేస్తామన్నారు. ప్రాంతాన్ని పరిశీలించి ఒక సంవత్సరం క్రితం శాంక్షన్ అయిన రోడ్డుని ఇంత వరకు ఎందుకు పూర్తి చేయలేదన్నారు. ఈ రోడ్లు ఇంత అధ్వనంగా ఉండటం వలన సుమారు 10 పాఠశాలలు, కళాశాలాలకు వెళ్లే విద్యార్ధులు జారిపాడిపోతున్నారు. ఈ రోడ్డు చాలా అద్వాన్నంగా ఉంది. దీనిని వెంటనే భవిష్యత్తులో ప్రమాదాలు జరిగకుండా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే జనసైనికులు స్వచందంగా స్థానిక ప్రజలతో కలిసి శ్రమాధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు సిడగం సురేం ద్ర సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కొమ్ముల దినేష్ ఉపాధ్యక్షులు పినిశెట్టి శ్రీనివాస్ విన్నకోట గోపి, తులా రామలింగేశ్వరరావు, యాళ్ల రవీంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ, ఆచంట రామకృష్ణ, బొద్దని శిరీష్, అలుగు సత్తిబాబు, మద్దాల వెంకట్, మిడిమించి చిన్ని, చెన్ను మనోజ్, లంక సాయి, తంగెళ్ళ సత్తిపండు, పోకల సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి సవాలు



**రాజంపేట (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధిని ప్రశ్నించిన రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డికి, వైసిపి నాయకత్వానికి, ఎంపీ మిధున్ రెడ్డికి, ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజినికి మద్యపానం నిషేధమని చెప్పి అధికారం లోకి వచ్చి హైవేలో మద్యం షాపులను బార్ లను తీసేసి ప్రోమో కేర్ సెంటర్ ను సంపూర్ణ స్థాయిలో అందుబాటులోకి తీసుకొని రావటంతో పాటు, ఏరియా హాస్పిటల్‌గా ఉన్న రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే జిల్లా హాస్పిటల్‌గా గుర్తించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సదుపాయాలను పేదల కి అందుబాటులోకి తీసుకొచ్చి వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలని రాజంపేట జనసేన నాయకులు సవాల్ విసిరారు. అన్ని అర్హతలు ఉన్న రాజంపేట జిల్లా కేంద్రంగా కాకుండా మెడికల్ కాలేజీని కూడా కోల్పోయి కనీస ఆరోగ్య వసతులన్నీ ఏర్పాటు చేయలేకపోతున్నారు. జనసేన పార్టీ డిమాండ్లను తీర్చని పక్షంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని రాజంపేట జనసేన పార్టీ నాయకులు మీడియా సమక్షంలో ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాల సాయి కృష్ణ, ఓబులేసు జిగిలి, షేక్ సలీం, రామ శ్రీని వాసులు, వీర మహిళలు రెడ్డి రాణి. ఎన్, రూప.పీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి వైన్స్ షాపులో డిజిటల్ పేమెంట్ ఎందుకు తీసుకోవట్లేదు??

**నెల్లూరు (జనస్వరం) :** జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ బటన్ నొక్కి డిజిటల్ పేమెంట్లు పంపగల సీఎం జగన్మోహన్ రెడ్డి గత వారంలో మీరు నొక్కిన బటన్ అమ్మఒడి డబ్బు ఇంకా చాలామందికి పడలేదు. ఎన్నో బట్టలు నొక్కిన మీకు డిజిటల్ పేమెంట్ ప్రాముఖ్యత తెలిసే ఉంటుంది.. ఒకపక్క పది సంవత్సరాల నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ డిజిటలైజ్ అవుతుంది ఇండియా అనేక ప్రచార మాధ్యమాల ద్వారా చెబుతూనే ఉన్నారు. అయినా అక్రమార్జన విషయంలో మీకు ఇవన్నీ కనపడవు, వినబడవు లేండి. మాట తప్పడం మడమ తిప్పడం అలవాటైన మీరు మద్యపానం పూర్తిగా నిషేధిస్తామని చెప్పి ఆడపడుచుల నల్లపూసలతో ఆడుకుంటున్న మీరు ప్రభుత్వ రెవెన్యూకి కూడా చిల్లు పడే చిల్లు కొడుతున్నారు. సొంత బ్రాండ్లతో ఎంత అమ్ముతున్నారని లెక్కలు ఎవరికి తెలుసు ఒకపక్క కోర్టు తీర్పులిచ్చినా, కేంద్రం వారించిన ఇదిగో చేస్తున్నాం అదుగో చేస్తున్నామని మద్యం మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్ల విషయం నాలుగు సంవత్సరాలుగా డిలే చేస్తూనే ఉన్నారు. టీ కొట్టు,పండ్ల బండ్ల దగ్గర నుంచి పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు కూడా డిజిటల్ పేమెంట్స్ అంగీకరిస్తుంటే.. ప్రజల ప్రాణా



లతో ఆడుకునే భారీ వ్యాపారమైన మద్య దుకాణాల్లో డిజిటల్ పేమెంట్లు ఎందుకు అంగీకరించట్లేదు. ఈ విషయంలో బిజెపి పెద్దలు చెప్పినట్లుగా భారీగా నల్లధనం మార్పిడి జరుగుతుంది చేతులు మారుతుంది. ఈ రోజున బీజేపీ పెద్దలతో కలిసి కలెక్టర్‌కి డిజిటల్ పేమెంట్లు తప్పనిసరి చేయవలసిందిగా అప్పుడే మద్యం ఎంత అమ్ముతున్నారని, విషయం తెలిసే వచ్చి రెవిన్యూ చిల్లు పడకుండా ఉంటుందని ఫిర్యాదు చేశారు. గతంలో మందు తాగి మంచాన పెడితే దాదాపుగా సంవత్సరాలు బతికేవారు, కొంతమంది జాగ్రత్తలు తీసుకుని తాగకుంటే ఆరోగ్యం మెరుగుపడే పరిస్థితి కూడా ఉండేది. జగన్ బ్రాండ్ వచ్చిన తర్వాత లివర్ ప్రాబ్లం వచ్చి జనాల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. బిజెపి పెద్దలు చెప్పినట్లుగా మద్యపానం వల్ల ప్రాణాల పోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని తెలిపారు. మద్యపానం పూర్తిగా నిషేధం చేస్తానన్న ప్రభుత్వం టార్గెట్లు ఇచ్చి అంచలంచలుగా వ్యాపారం పెంచుకుంటూనే ఉంది. రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బీజేపీతో కలిసి పని చేసి ప్రజా ప్రభుత్వానికి అవకాశం వచ్చే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వైన్ షాపులలో ఎలైట్ షాపులలో డిజిటల్ పేమెంట్ లావాదేవీలు జరగాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకు విజయలక్ష్మి కర్నాటి ఆంజనేయ రెడ్డి జనసేన నాయకులు కిషోర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు బి శ్రీనివాసులు ఎర్రబోలు రాజేష్ వంశీధర్ రెడ్డి రఘునాథ్ రాజు మురళీకృష్ణమ నాయుడు కుడుముల గిరికుమార్ గౌడ్ మిడతల రమేష్ పులిచెర్ల వెంకటనారాయణరెడ్డి యాకసిరి ఫణి రాజు కామేశ్వరమ్మ కాయల మధు కుప్పా ప్రసన్నమ్మ అశోక్ నాయుడు కందికట్ల రాజేశ్వరమ్మ పెద్ద రోశయ్య పిడుగు లోకేష్ సోషల్ మీడియా బాబు సురేష్జనసేన పార్టీ తరఫున ప్రశాంత్ గౌడ్, ఖలీల్, హేమచంద్ర యాదవ్, వర్షన్ వర, బన్నీ, మౌనిష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దికెరలో సాయినగర్‌లో జనసేన ప్రజా పోరాట యాత్ర



**పత్తికొండ (జనస్వరం) :** జనసేన పార్టీ మద్దికేర మండలం నాయకులు, గద్దల రాజు, సోంపల్లి అశోక్ కుమార్, మనోజ్ కుమార్, వడ్ల నరేష్, గద్దల అజయ్, ఆధ్వర్యంలో జరిగినటువంటి ప్రజా పోరాట యాత్రలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్ మద్దికేర గ్రామంలోని సాయి నగర్ కాలనీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీకి సంబంధించిన ప్రజా సమస్యలను మౌలిక సదుపాయాల పనితీరును తాగునీరు, గృహపకరణాల అవసరానికి ఉపయోగించే నీరు సదుపాయాలు, కాలనీ రోడ్ల దుస్థితిని పారిశుభ్ర కాలువల గురించి కాలనీ వాసుని అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ సాయి నగర్ కాలనీ ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు పైబడిన ఇప్పటివరకు పంచాయతీ ద్వారా ప్రధాన నీటి పారుదల సౌకర్యాన్ని పైప్ లైన్లను ఇంతవరకు ఏర్పాటు చేయలేదని, కాలనీల మధ్య ఉండే రోడ్లను ఇప్పటివరకు సిసి రోడ్లుగా మార్చలేదని సిసి రోడ్లు లేకపోవడంతో గృహాల నుండి వచ్చే వ్యర్థ పదార్థాల నీరు రోడ్లు పైకి నిలిచిన దృశ్యాలు చూసామని, కాలువలు నిర్మించలేదని వివరించారు. ప్రధానంగా సాయి నగర్ కాలనీ మొత్తానికి సంబంధించి కేవలం మూడు వీధి ట్యాంకుల ద్వారా దాదాపు 400 ఇల్లలకు నీరు అందించే విధానం సరిపోవడం లేదని, ఆ బోర్ల నుంచి వచ్చే నీరులో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉంటుందని కాలనీవాసులు వివరించారు. మద్దికేర మండలంలోని సాయి నగర్ కాలనీకి సంబంధించినటువంటి గృహాల్లో దాదాపు 30 శాతం గృహాల్లో బాడుగలకు ఉన్నటువంటి కుటుంబాలకు జగనన్న కేటాయించినటువంటి జగనన్న కాలనీలో ఎటువంటి స్థలాలు కానీ, ప్రధానమంత్రి వికాస్ యోజన కింద ఇచ్చేటువంటి గృహకల్పన సంబంధించినటువంటి పథకాలు అందలేదని కాలనీవాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గద్దల రాజు, అజయ్ కుమార్ ఎంపీటీసీ వడ్డే విరేష్మ, నోజ్ కుమార్, వడ్ల నరేష్, అశోక్ కుమార్, ప్రభాకర్ యాదవ్, లింగరాజు, విరేష్, అంజి, శ్రీకాంత్, ఖాసే, వంశీ పాల్గొన్నారు.

# భీమసింగి షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి

**విజయనగరం (జనస్వరం) :** జామి మండలంలో ఉన్న భీమసింగి షుగర్ ఫ్యాక్టరీనీ ఆధునీకరణం చేస్తామనే నెపంతో నాలుగు సంవత్సరాలుగా ఈ ఫ్యాక్టరీని మూసి వేయడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ మీద ఆధారపడ్డ ఉద్యోగులు ఈ ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేసే రైతులు ఫ్యాక్టరీ మూతపడటం వల్ల అన్యాయాన్ని గురవుతున్నారు. కావున కొత్త పరిశ్రమలు తీసుకు రాకపోయినా పర్వాలేదు ఉన్న పరిశ్రమలు పునరుద్ధరించి వాటిని ఆధునికరించి నడపవలసిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పందించకపోవడంతో నాయకుల లబ్దికోసం రకరకాల కారణాలు చూపుతూ ఫ్యాక్టరీ నిర్వీర్యం చేశారు. విజయనగరం జిల్లాకి తలమానికంగా ఉన్న ఈ ఫ్యాక్టరీని వెంటనే తెరిచి ఇక్కడున్న రైతులకు న్యాయం చేయవలసిందిగా అఖిలపక్షంలో భాగంగా జనసేన పార్టీ ధర్నాలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై అన్ని పార్టీల నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జామి మండల నాయకులు భోజరాజు సత్యనారాయణ, పివిఆర్ వర్మ రాజు, దేగల ఈశ్వరరావు, పిన్నింటి ఆదినారాయణ, పోతల రాంబాబు, జన్నెల బాలకృష్ణ, వారాది స్వామి నాయుడు, పోలిపర్తి గోవిందా, కిలారి రాము, గజపతినగరం నియోజకవర్గం నాయకులు కలిగి పండు, పైల మహేష్, కలగల శ్రీను, ఎస్ కోట నియోజకవర్గ నాయకులు రామకోటి, ఫిరోజ్, జనసైనికులు పాల్గొన్నారు.




# అనంత ప్రజల రైతుల తాగు సాగునీరు అందేనా!!



**అనంతపురం (జనస్వరం) :** జిల్లా వెన్నుముక అయిన హెచ్ఎల్‌సి కెనాల్ 73 ఏళ్లుగా అనంతపురం జిల్లా ప్రజానీకానికి తాగు సాగునీరు అందిస్తున్నా ఆధునికరణ పేరుతో ప్రభుత్వాలు కార్యాచరణ ఊసే ఎత్తలేదని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు అందుకే ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం హెచ్ఎల్సీ కెనాల్ వద్ద మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం కర్ణాటక సరిహద్దు ప్రాంతం వరకు ఆధునికరణ పనులు పూర్తి చేయగా ఏపీలోని జగన్ రెడ్డి ప్రభుత్వం జిల్లాలోని 84 కిలోమీటర్ల కాలవకు ఆధునికరణ చెప్పట్టలేదు, కనీసం దాని ప్రస్తావన కూడా తీసుకురావడం లేదని అనంత ప్రజల రైతాంగం పట్ల ఉదాసీనత ప్రదర్శించడం పై మండిపడ్డారు. రెండు లక్షల ఏకరాలకు నీరు అందించే హెచ్ఎల్సీ కాలువ శిథిలావస్థకు చేరుకుందన్నారు. నవీకరణ పేరు చెప్పి ప్రభుత్వాలు రోజులు గడుస్తున్న పట్టించుకోవడం లేదని ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. నీటి వనరులు ఉన్న హెచ్ ఎల్ సి కెనాల్ శిథిలావస్థకు చేరుకోవడం వలన నీటిని సరిగా ఉపయోగించలేని స్థితిలో హెచ్ఎల్సీ కెనాల్ ఉందన్నారు. ఎక్కడికి అక్కడ వంతెనలు శిథిలావస్థకు చేరాయి, రైతుల సాగుకు ఇబ్బంది కరంగా మారిందని ఇప్పటికైనా అనంతపురం జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు స్పందించి జగన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరితిగతిన ఆధునీకరణ పనులు పూర్తి చేసే రకంగా కార్యచరణ రూపొందించాలని జనసేన తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో హెచ్ఎల్‌సి కెనాల్ ఆధునీకరణ విషయంలో జనసేన పార్టీ ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి అవుకు విజయ్ కుమార్, ముప్పూరి క్రిష్ణ, అనంతపురం నగర ఉపాధ్యక్షులు జెక్కిరెడ్డి ఆదినారాయణ, నగర కార్యదర్శి హరీష్ రాయల్, రాప్తాడు రూరల్ మండలం అధ్యక్షులు రామాంజి, పవనిజం రాజు, వెంకటేశు పాల్గొన్నారు.

# లక్ష కోట్లు, నాలుగు ప్యాలెస్లున్న సీఎం జగన్.. పెత్తందారు కాదు చాలా పేదోడు, నిరుపేదవాడు




**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ అమరావతిలో సీఎం జగన్మోహన్ రెడ్డి నగరానికి సంబంధించినటువంటి పేద మధ్యతరగతి మహిళలకు ఎవరికి కూడా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయలేదని, ఇళ్ల పట్టాలు పంపిణీ చేసింది. కేవలం వైసీపీ నాయకులకి, కార్యకర్తలకి వాలంటీర్లకి మాత్రమేనని మీరు నగరంలోని మహిళలును పెద్ద ఎత్తున మోసం చేశారని, అర్హుల జాబితాలో బీసీ, ఎస్టీ మైనార్టీ మహిళ పేర్లను పెద్ద ఎత్తున తొలగించారన్నారు. తొలగించిన జాబితాలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు వాలంటీర్ల పేర్లను చేర్చిన మాట ముమ్మాటికి నిజం అని వైసీపీ నాయకుల మాటల్ని గాని, సీఎం జగన్మోహన్ రెడ్డి మాటల్ని గాని విజయవాడ నగర మహిళలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయడానికి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అందరూ కూడా నైట్ డ్యూటీ చేశారని, వారు సీఎం సభకు బలవంతంగా జనాన్ని బస్సుల్లో తరలించడానికి అష్ట కష్టాలు పడ్డారని, సీఎం సభలో పాల్గొన్నది సామాన్య ప్రజలే అని సెంటు భూమి పథకం కింద లబ్ధి పొందిన లబ్ధిదారులు మాత్రం కాదని, అదే విధంగా సెంటు భూమి పథకం పేరుతో నగరంలో 12,000 మందిని జక్కంపూడిలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయానికి దూరం చేసింది వైసిపి నాయకులు సీఎం జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. వారి సొంత ఇంటి కలకు దూరం చేసినటువంటి మాట ముమ్మాటికి నిజమని గత ప్రభుత్వంలో నిర్మాణం 80 శాతం పూర్తి చేశారని, మిగిలిన 20 శాతం పూర్తి చేయడానికి ఈ వైసీపీ ప్రభుత్వానికి నాలుగున్నరఏళ్ల సమయం చాలా.. లేదా అని, గతంలో విజయవాడ నగర మహిళలందరూ కూడా పెద్ద ఎత్తున 25 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు చెల్లించారని ఈరోజుకి వారికి టిడ్కో ఇళ్లు రాకుండా వారు గృహప్రవేశాలు చేయనీయకుండా ఇప్పటికీ వాయిదాలు వడ్డీలు చెల్లించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటే అది కేవలం వైసీపీ నాయకులు వల్ల సీఎం జగన్మోహన్ రెడ్డి వల్లేనని, పశ్చిమ నియోజకవర్గంలో ఇంతవరకు కేటాయించిన ఇళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించలేకపోయారంటే స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు ఏ స్థాయిలో ఆ సమర్థుడో పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నిర్మాణంలో పూర్తి చేయడంలో పట్టించుకోనటువంటి ఈ అసమర్థ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు మాకు అవసరం లేదని పశ్చిమ నియోజకవర్గం ప్రజలు అందరూ కూడా ముక్తకంఠంతో తెలియజేస్తున్నారన్నారు. అదే విధంగా అమరావతిలో సెంటు భూము కింద ఇల్లు పొందిన లబ్ధిదారులలో స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావుకి చెందిన బంధువులు చుట్టాలు ఆయన చుట్టూ తిరిగే వ్యక్తులే పెద్ద ఎత్తున లబ్ధి పొందారని దీనికి ఈనాడు శీర్షికలో ప్రచురణ అయిన ఆర్టికల్ నిదర్శనమని తెలిపారు. ఈ అంశం మీద వైసిపి నాయకులు మాట్లాడకుండా ఉన్నారంటే పెద్ద ఎత్తున సెంటు భూమి పథకంలో వైసిపి నాయకులు లబ్ధిదారులుగా ఉన్నారని అర్థమవుతుందని, సీఎం జగన్మోహన్ రెడ్డి సభలో పదేపదే నా ఎస్టి.. నా బిసి.. నా మైనార్టీ.. అని మాట్లాడుతున్నారని సీఎం జగన్ మోహన్ రెడ్డి మీరు అగ్రవర్ణ కులానికి చెందినవారని మీరు పదేపదే నా ఎస్టీ.. నా బిసి.. నా మైనార్టీ అని మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. మీరు నా పేదింటి వారు అని కూడా మాట్లాడుతున్నారని లక్ష కోట్లు, నాలుగు ప్యాలస్లున్న మీరు ఏ విధంగా పేదవారు అవుతారని దీనికి మీరు సమాధానం చెప్పాలని బీసీలను ఎస్టీలను మైనార్టీలను దారుణంగా మోసం చేసినట్లు తెలిపారు. జోగి రమేష్ సభలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని జోగి రమేష్కి గతంలోనే చెప్పానని నీ పేరు జోగి రమేష్ కాదని నీ పేరు జోకర్ రమేష్ అని నువ్వు కారులో వెళ్తే బీసీ మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు లేచి నిల్చవాలా అని, అటువంటి నువ్వు పేదవారి గురించి మాట్లాడతావా అని నీలో పెత్తందారు లక్షణాలు పూర్తిగా ఉన్నాయని అవినీతి సొమ్ముతో కొవ్వెక్కి నువ్వు పవన్ కళ్యాణ్ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావని, నువ్వు మంత్రి అయ్యాక కోట్ల రూపాయలు అవినీతి సొమ్ముతో హైదరాబాద్ వెళ్లి భూములు కొంటున్న మాట వాస్తవం కాదా అని ? నీలాంటి వ్యక్తులు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరికనేది లేదని, మీరు జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ కోటలు బద్దలు కొట్టి ఏదో సాధించేశారు అన్నట్లుగా మాట్లాడుతున్నారని జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రత్యేక హోదా ఏమైనా సాధించారా?, విభజన హామీలు సాధించారా? పోలవరం పూర్తి చేశారా?, రైల్వే జోన్ సాధించారా? ఇవేమీ చేయని జగన్ మోహన్ రెడ్డి గారు ఢిల్లీ కోటలు బద్దలు కొట్టారని పొగుడుతూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, మీరు ఢిల్లీ కోటలు బద్దలు కొట్టడం కాదు, రాష్ట్ర ఖజానాని బద్దలు కొట్టారని లక్షల కోట్లు కాజేసారని పేద ప్రజల జీవితాన్ని అస్తవ్యస్తం చేశారని, నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పించకుండా పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి వారికి తీసుకొచ్చారని పెట్టుబడులు పరిశ్రమలు రాకుండా అడ్డుపడ్డారని మీరు మోహన్ రెడ్డి గురించి పొగడ్తలతో ముంచేత్తేతే జగన్మోహన్ రెడ్డి, మీకు సీట్ ఇస్తారని ఎన్నికలకు ఫండ్ స్తారని ఉద్దేశంతో కావాలంటే మీరు ఆయనకి భజన చేసుకోండి గాని ప్రజల్ని పక్కదారి పట్టించే లాగా అబద్ధపు ప్రచారం చేస్తే రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని రాబోయే ఎన్నికల్లో మీకు కచ్చితంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో కొరగంజి వెంకటరమణ, ఆకుల రవిశంకర్, శ్రీను, సోము మహేష్, పవన్ కళ్యాణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# నిర్విరామంగా కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట



**విశాఖపట్నం (జనస్వరం) :** విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 79వ రోజుకు చేరుకుంది. దక్షిణ నియోజకవర్గంలో డాక్టర్ కందుల ఆధ్వర్యంలో నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుంటున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా తాను ఒక కుటుంబ సభ్యుడిగా ముందు ఉండి వారికి సహాయాన్ని అందిస్తున్నారు. నిరుపేద మహిళలకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్నారు. పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను, నోటు పుస్తకాలను అందిస్తున్నారు. అనారోగ్య కారణాలతో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. నిత్యవసర వస్తువులను కూడా పంపిణీ చేస్తున్నారు. తన సొంత నిధులతో నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తన సేవలను మరింతగా విస్తరిస్తున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి అక్కడికి వెళ్తున్నారు. వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజలను కలుస్తున్నట్లు తెలిపారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్నట్లు వెల్లడించారు. జనసేన తోనే ప్రజలకు మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంటి, అప్పలరాజు, వేణు, దొడ్డి కిషోర్, మెకానిక్ చిన్న, చందు, అప్పారావు, శ్రీను, కృష్ణ, సూర్యనారాయణ, కుమారి, దుర్గా, హేమ, మంగ, దక్షిణ నియోజవర్గం యువ నాయకుడు బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార మదంతో మాట్లాడుతున్న జోగి రమేష్



**అనంతపురం (జనస్వరం) :** రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అమరావతి బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి అధికార మదమెక్కి మాట్లాడిన తప్పుడు మాటలని తీవ్రంగా ఖండిస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు జయరాం రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ మీ మాటలు వింటూ బహిరంగ సభలో పైశాచిక ఆనందం పొందిన సీఎం జగన్ ప్రవర్తన తీరుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జోగి రమేష్ మీరు కడుపుకు అన్నం తినే వ్యక్తులైతే మీ శాఖకు సంబంధించి పురోగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేయండి? గతంలో మీరు మీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు 30 లక్షల ఇన్నిస్తున్నామని గొప్పలు చెప్పారు? కాలనీలు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని డప్పులు కొట్టారు? ఇంతవరకు లబ్ధిదారులకు ఎన్ని ఊర్లు నిర్మించి ఇచ్చారు? లబ్ధిదారుకు ఎన్ని గృహాలు నిర్మించి అందజేశారు? మీకు చేతనైతే దమ్ము ధైరం ఉంటే సమీక్ష జరిపి రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు. కేవలం మీకు మంత్రి పదవులు ఇచ్చింది జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పైన వ్యక్తిగత విమర్శలు చేయడానికా? రాష్ట్ర ప్రజల బాబోగులు మీకు పట్టవా? జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని వ్యక్తిగతంగా విమర్శిస్తాం? కేసులు పెడతామంటే మేము తీవ్రంగా ప్రతిఘటిస్తాం? ఇప్పటికే రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీరమైపోయినాయ్? ప్రభుత్వం పైన రాష్ట్ర ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. మీకు చాతనైతే దమ్ము ధైర్యం ఉంటే మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్తించండి? ప్రజా సంపదని? పకృతి ఓనరుల్ని దోచుకుంటాం అంటే రాష్ట్ర ప్రజల హర్షించరు? మీ ముఖ్యమంత్రి ప్రజలకు కనపడకుండా పరదాల చాటున దాక్కొని వెళ్లడానికి.. మీ పైశాచికానందానికి చెట్లను కూడా నరికేస్తున్నారు? ఇప్పటికైనా కండకావరం తగ్గించుకొని, ఒళ్ళు దగ్గర పెట్టుకుని రాష్ట్ర ప్రజలకు మంచి చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్స్ పంపిణీ



**సత్తెనపల్లి (జనస్వరం) :** రాజుపాలెం మండలం అంచులు వారి పాలెంలో ఘనంగా, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్టు, అంచుల వారి పాలెంలో ఘనంగా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా, రాజుపాలెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు, తోట నర్సయ్య, చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తల కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. అలాగే మనం రూ.500లు కడితే, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కార్యకర్తల కోసం, తన కష్టపడ్డ సొంత సొమ్మును రూ.2000లు, కలిపి, తన సొంత డబ్బును ఇన్సూరెన్స్గా కట్టి, జనసేన కార్యకర్తల కుటుంబా లకు అండగా నిలిచిన ఒక పవన్ కళ్యాణ్ అని తెలిపారు. కుటుంబ సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించా రన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ, క్రియాశీలక వాలంటరీ, తోట హరి బాబు, అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, తోట లక్ష్మీ నారాయణ, అంచుల వారి పాలెం ఉపాధ్యక్షులు, కోటి, జనసేన పార్టీ సీనియర్ నాయ కులు, తోట వెంకటేశ్వర్లు, అనుపాలెం సీనియర్ నాయకుడు వీర్ల బ్రహ్మేశ్వర రావు, జూపల్లి. సుబ్రహ్మణ్యం, తోట. శ్రీను, పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కార్పొరేటర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం (జనస్వరం) :** ప్రజా సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తున్న దక్షిణ నియోజకవర్గ నాయకుడు, 32వ వార్డు కార్పొరేటర్, కందుల నాగరాజుకు విశేష ప్రజాధరణ లభిస్తుంది జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు తగ్గట్టుగా ప్రతిక్షణం ప్రజల కోసం దక్షిణ నియోజకవర్గం నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు కృషి చేస్తున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నిత్యం నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ నేరుగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తున్నారు.

## సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యేపై రోసనూరు సోమశేఖర్ ఫైర్



**సూళ్లూరుపేట (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే తన ఉనికిని చాటు కోవడం కోసం చేసిన దిగజారుడు వ్యాఖ్యలను సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ తిప్పి కొట్టారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ అధినేత జగన్, వైసీపీ నేతలు ప్రజలకు సంబంధించిన డేటా ప్రైవేట్ కంపెనీలకు ఎందుకు వెళుతుందని అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ రోజున గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ వాలంటీర్ అనే సమాంతర వ్యవస్థను మీరు తీసుకొచ్చి అదే తప్పు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంబంధించిన డేటాను హైదరాబాద్ నానకరం గూడా లోని ఎఫ్ఓఏ అనే కంపెనీకి ఎలా వెళుతుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అడిగితే అది మీకు ఇప్పుడు తప్పనిపించిందా? అని ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యని ప్రశ్నించారు. ఈ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి నెలకు సుమారు 127 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? ఈ వాలంటీర్ వ్యవస్థ మీ వైసీపీ పార్టీ మనుగడ కోసం కాదా అని సోమశేఖర్ ప్రశ్నాస్త్రాలు సందించారు. పబ్లిక్ సభల్లో ప్రతిపక్ష నేతలపై సద్విమర్శలు చేయడం రాజకీయాల్లో ఆరోగ్యకరం, కానీ అందుకు భిన్నంగా దిగజారుడు మాటలు మాట్లాడటం మీకు మీ నాయకుడికి అలవాటుగా మారటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని గుర్తు చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా మన ఆంధ్ర ప్రదేశ్ ను మీ వైసీపీ హయాంలో చేయగలిగారు, ఇది మీరు సాధించిన ఘనత అని వాపోయారు. జాబ్ క్యాలెండర్ లేదు, పోలవరం పూర్తి కాదు, మద్యం పూర్తిగా నిషేధం అని మహిళలకు కల్లబొల్లి మాటలు చెప్పి మీరే పిచ్చి మద్యాన్ని తయారు చేస్తూ అధిక రేట్లు పెంచి రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజానీకం జీవితాలపై దెబ్బ కొడుతున్నారు, రోడ్లు నిర్మించరు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు అంగన్వాడీ ఆశ వర్కర్లకు జీతాలు సమయానికి ఇవ్వరు, ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగులకు కనీస వేతనం రూ.20000లు చేయలేరు, ఇష్టానుసారంగా కరెంటు బిల్లులు పెంచుతారు, పెట్రోల్ డీజిల్ రెట్లు మీద స్టేట్ ట్యాక్స్ తగ్గించరు, వంట గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటేలా పెంచుకుంటూ పోతారు, కౌలు రైతులను పట్టించుకోరు, అమ్మఒడి ఇద్దరికి అని చెప్పి ఒకరికే ఇస్తారు అందులో సగం కేంద్ర ప్రభుత్వంది అది కూడా అందరికీ ఇవ్వరు.

వారం రోజుల సీపీఎస్ రద్దు గోవిందా! పరిశ్రమలు తీసుకురాక పోగా ఉన్న పరిశ్రమలు ధన దాహంతో తరిమిగొట్టడం ఆఖరికి అండర్ వేర్ సంస్థ జాకీతో సహా అని వైసీపీ అసమర్ధత పాలనపై సోమశేఖర్ ధ్వజమెత్తారు. 10 యేళ్లు ఎమ్మెల్యే అని చెప్పుకోవడం కాదు చేతనైతే ఉన్న ఈ కొన్ని మాసాలైన నియోజక అభివృద్ధిపై దృష్టి సారించాలని, ముఖ్యంగా షార్ పరిసర ప్రాంతాలైన పులికాట్ మీదుగా కొరిడి పేర్నాడు గ్రామాలకు వెళ్లే రోడ్డు కనీసం ఈ ఒక్కటైనా నిర్మించాలని వైసీపీ ఎమ్మెల్యేకి సోమశేఖర్ సూచించారు.

## రాజ్యాంగ మంత్రి పదవికి అనర్హుడు మంత్రి జోగి రమేష్



**రాజంపేట (జనస్వరం) :** జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముక్రం చాన్, రాయచోటి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ షేక్ హసన్ భాష, జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ ఇటీవల అమరావతిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి వ్యక్తిగత విషయాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దగ్గర ఎలాగైనా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టికెట్ కొట్టాలని అధికార మదంతో మాట్లాడిన పరుష పదజాలంపై తీవ్రంగా ఖండిస్తున్నాం. జోగి రమేష్ నువ్వు ఒక రోగివి మీరు కడుపుకు అన్నం తినే వ్యక్తులైతే మీ శాఖ సంబంధించిన పురోగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేయండి. గతంలో మీరు ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు 30 లక్షల ఇల్లిస్తున్నామని గొప్పలు చెప్పారు కాలనీలు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని డప్పులు కొట్టారు. ఎంతవరకు లబ్ధిదారులకు ఎన్ని ఊర్లు నిర్మించారు లబ్ధిదారులకు ఎన్ని గృహాలు నిర్మించి అందజేశారు. మీకు చేతనైతే దమ్ము ధైర్యం ఉంటే సమీక్ష జరిపి రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. కేవలం మీకు మంత్రి పదవులు ఇచ్చింది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పైన వ్యక్తి విమర్శలు చేయడానికా? లేక రాష్ట్ర ప్రయోజనాలను ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేటువంటి విధంగా చెప్పడానికా? జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా విమర్శిస్తాను కేసులు పెడతామంటే మేము చూస్తూ ఊరుకోం తీవ్రంగా ప్రతికటిస్తాం. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిరివీర్యమైపోయాయి ప్రభుత్వం పైన రాష్ట్ర ప్రజలు తీవ్ర మనస్థాపంతో ఉన్నారు. మీకు చాతనైతే దమ్ము ధైర్యం ఉంటే మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి. అంతేకాని ప్రజాసంపదని ప్రకృతి వనరులను దోచుకుంటామంటే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరు రాబోయే కాలంలో మీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మీ ముఖ్యమంత్రి ప్రజలకు కనపడకుండా పరదాలు చాటున దాక్కుని వెళ్లడానికి మీ పైశాచిక ఆనందానికి చెట్లను కూడా నరికేస్తున్నారు. ఇప్పటికైనా కండకావరం తగ్గించుకొని వొళ్ళు దగ్గర పెట్టుకొని రాష్ట్ర ప్రజలకు మంచి చేస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు షేక్ రియాజ్, రాయచోటి పట్టణ నాయకులు, షబ్బీర్ అలీ, ఖాసిమ్, యువ నాయకులు దినేష్, విజయ్, జనసైనికులు పాల్గొన్నారు.

### మంత్రి జోగిరమేష్ రాజకీయ జీవితం

## భూస్థాపితం కావడం తథ్యం



**అనంతపురం (జనస్వరం) :** పవన్ కళ్యాణ్‌పై అనిచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి జోగి రమేష్‌పై తీవ్రస్థాయిలో వాసగిరి మణికంఠ ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ మీ నాయకుడు మెప్పు కోసం పవన్ కళ్యాణ్ మూడు పిల్లల గురించి మాట్లాడడం కాదు, చేతనైతే నీ గృహ నిర్మాణ శాఖ గురించి మాట్లాడు. మీ నాయకుడు సీఎం అయిన వెంటనే రాష్ట్రంలో 28 లక్షల ఇల్లు కట్టిస్తానన్నాడు, మీరు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయితుంది, మీరు పూర్తి చేసిన ఇల్లు గురించి గవర్నమెంట్ సైట్లో పొందుపరచండి, జగనన్న కాలనీలో మౌలిక వస్తువుల కోసం అనే 34 వేల కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటికీ ఏ కాలనీలో కూడా కనీసం కరెంటు, రోడ్లు, నీళ్లు, వీధి దీపాలు లేవు. జగనన్న కాలనీల కోసం స్థలా సేకరణలో 10 లక్షలు 20లక్షలు విలువ కానీ భూములకు మీ ప్రభుత్వం 60 లక్షల నుండి కోటి రూపాయలు వరకు చెల్లించి వేల కోట్ల రూపాయలు అవినీతికి కుంభకోణానికి పాల్పడింది. మీ జగనన్న ముఖ్యమంత్రి అవుతానే కిడ్కోలు 1 రూపాయికే రిజిస్ట్రేషన్ చేయిస్తానన్నాడు, ఇప్పుడు వరకు ఎన్ని ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించారు వీటన్నిటికీ సమాధానం చెప్పు అంతేగాని నిస్వార్ధ నాయకుడు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు, ముఖ్యంగా పదవుల్లో ఉన్న మీరు సరైన భాష మాట్లాడకపోతే ప్రజలే రాబోయే రోజుల్లో ఓటురూపంలో తగిన బుద్ధి చెబుతారు ఇప్పటికైనా మారండి అని హితవు పలికారు.

### జనసైనికుల భద్రతయే

## పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం



**సత్తెనపల్లి (జనస్వరం) :** రాజుపాలెం మండలంలో అంచులవారిపాలెం గ్రామంలో ఘనంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేశారు. అంచుల వారిపాలెం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్త ఇంటికి వెళ్లి సభ్యత్వ కిట్లు అందజేశారు. రాజు పాలెం మండలం జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన బసవల శైలజ, అంచుల వారిపాలెం గ్రామ అధ్యక్షులు బసవల వెంకటకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తమ పార్టీ కార్యకర్తల కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం పవన్ కళ్యాణ్ గొప్ప ఆలోచనా విధానానికి నిదర్శనం పార్టీ నాయకులు, కార్య కర్తలు, వీర మహిళలలు అని తెలియజేశారు. జనసేన పార్టీ సభ్యత్వం పొం దడం అంటే జనాన్ని దోచుకునే అవినీతి పరమైన, అనైతిక రాజకీయాలకు అతీతంగా నిజమైన జనసేవకుడు కంకణం కట్టుకోవడమే.. ఈ కార్యక్రమాలకు రాజుపాలెం మండల కార్యదర్శి క్రియాశీలక వాలంటీర్ తమ్మిశెట్టి మహేష్ బాబు, మండల సంయుక్త కార్యదర్శి గలబా నాగేశ్వరరావు, బూత్ కమిటీ తోట నాగేశ్వరావు, తోట సుబ్బారావు, వేపూరి వెంకటేశ్వర్లు, అంచుల చిన్న వెంక య్య, అంచుల శ్రీకాంత్, తోటశివరావు, లింగంపల్లి కొండలు, అంచుల కుమా రస్వామి, పోకల వీరయ్య నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## మైఫోర్స్ మహేష్ రిలే నిరాహారదీక్ష - ప్రభుత్వ స్పందన

**- వచ్చే నెల 20వ తేది లోగా వీధి దీపాలు, నీటి సమస్య పరిష్కారించకపోతే ఆమరణ నిరాహార దీక్ష**

**- జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయకర్త మైఫోర్స్ మహేష్**



**మదనపల్లి (జనస్వరం) :** జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ చేపట్టిన రిలే నిరాహారదీక్షకు అధికార యంత్రంగంలో కదలిక వచ్చింది. సోమవారం జనసేన పార్టీ ఆద్వర్యంలో మదనపల్లె మున్సిపాలిటీ అనపగుట్ట, చంద్ర కాలనీ, బి.కే.పల్లి వాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నిరాహార దీక్ష చేపట్టడానికి ముందే డియాస్పీ కేశప్ప ఆద్వర్యంలో సిఐ మహబూబ్ బాషా, ఎస్ఐ హరిహర ప్రసాద్ పర్మిషన్ లేదంటూ మైక్ సెట్, కుర్చీలు తొలగించారు. దీంతో కొంత సేపు రిలే నిరాహార దీక్ష జరుగుతుందా లేదా అనే ప్రశ్న తలెత్తింది. మైఫోర్స్ మహేష్ అక్కడికి విచ్చేసి రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు. డియాస్పీ కేశప్ప ఆద్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రమిలా దీక్ష శిబిరం వద్దకు విచ్చేసి మైఫోర్స్ మహేష్, స్థానిక ప్రజలతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ కాలనీలో నెలకొన్న సమస్యలు నెల రోజుల కిందటే మీ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, అయిన అధికారులు స్పందించలేదని ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని చంద్ర కాలనీ, అనపగుట్ట, మంజునాధ కాలనీ, బి.కె.పల్లిలో ఇంటికి మంచినీటి సౌకర్యం, రోడ్లు, మురికి నీటి కాలువలు ఏర్పాటు చేయాలనే తమ డిమాండ్‌ను స్పష్టం చేశారు. మైఫోర్స్ మహేష్ ఆద్వర్యంలో చేపట్టిన జనం కోసమే జనసేన కార్యక్రమంలో ప్రత్యక్షంగా చూసిన సమస్యలను ఆయా కాలనీ వాసులతో కలిసి నెల రోజుల క్రితం పిర్యాదు చేయడం జరిగిందన్నారు. మురికినీటి కాలువలు ఏర్పాటు చేయాలని, ఇంటింటికి మంచినీరు సరఫరా చేయాలని, వీధులలో సిమెంటు రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

**- మైఫోర్స్ మహేష్ దీక్షకు స్పందించిన కమీషనర్ ప్రమీలా**

**- రూ.2.85 కోట్లతో అభివృద్ధి పనులంటూ కమీషనర్ ప్రకటన**

ఈ సందర్భంగా రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద కమీషనర్ ప్రమిలా మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను ప్రత్యక్షంగా చూడటం జరిగిందని, వాటిని పరిష్కారానికి మున్సిపల్ మీట్ లో చర్చించడం జరిగిందన్నారు. రూ.2.85 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు కల్పిస్తామని ప్రకటించారు. అంతే కాకుండా అమృత్ పథకం కింద ఇంటింటికీ నీటి సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చారు. దీనిపై మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ స్పష్టంగా ఏ తేదినా వీధి దీపాలు, నీటి సౌకర్యం కల్పిస్తారో స్పష్టమైన హామి ఇవ్వాలని పట్టుబట్టారు. దీనిపై కమీషనర్ ప్రమిలా స్పందిస్తూ వచ్చేనెల 20వ తేది లోగా నీరు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రిలే నిరాహారదీక్షను తాత్కాలికంగా విరమిస్తున్నామని మైఫోర్స్ మహేష్ ప్రకటించడంతో పోలీసులు, మున్సిపల్ అధికారులు ఊపిరి పిల్చుకున్నారు. అయితే వచ్చె నెల 20వ తేది లోగా సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో 21వ తేది నుంచి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆమరణ నిరాహారదీక్ష చేపడుతామని ప్రకటించారు.

### జనసైనికులు పోరాటంతో

## దిగివచ్చిన ప్రభుత్వ అధికారులు

**గుడివాడ (జనస్వరం) :** పట్టణంలో రోడ్లు మరమ్మత్తులు చేయాలన జనసైనికులు జోరు వర్షంలో మోకాలు మీద నిరసన కార్యక్రమం చేయడంతో వెంటనే స్పందించిన గుడివాడ మున్సిపాలిటీ సిబ్బంది కల్వర్టుకు మరమ్మత్తులు చేయడంతో ప్రజలు జనసైనికుల్ని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో రోడ్లు గుంతల మయం కావడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడటంతో జోరు వర్షంలో మోకాలు మోకాలు మీద నిరసన కార్యక్రమం తెలియజేయడంతో వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి కల్వర్టును మరమ్మతులు చేసి గుంతలను పూడ్చారని వారికి గుడివాడ జనసేన పార్టీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ్, గంటా శీను, జనసైనికులు పాల్గొన్నారు.



# జనసేన షణ్ముఖ వ్యూహంలో వైసిపి కొట్టుకు పోవడం ఖాయం



**చిత్తూరు (జనస్వరం) :** గంగాధర నెల్లూరు మండలంలో గడపగడప కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రతిస్పందనగా కార్వేటినగరం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనసేన ఇన్చార్జి యుగంధర్ మాట్లాడుతూ జనసేన షణ్ముఖ వ్యూహంలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని, జనసేన చేతిలో నారాయణస్వామి చిత్తుచిత్తుగా ఓడటం తధ్యమని తెలిపారు. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ పవన్ కళ్యాణ్ అజెండా అని, ఒక అద్భుతమైన మేనిఫెస్టో కలిగిన పార్టీ జనసేన అని కొనియాడారు. జనసేన మంచి మేనిఫెస్టో కలిగి ఉంది అనటానికి చక్కటి ఉదాహరణ యువతను పారిశ్రామికవేత్తలుగా చేయడమేనని ఉద్ఘాటించారు. ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 500 మందికి 10 లక్షల రూపాయలు తిరిగి చెల్లించని డబ్బులు ఇచ్చి వారి ద్వారా మరో పది మందికి ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. అర్థంపర్థం లేని మాటలు మాట్లాడే ఉప ముఖ్యమంత్రి నోరు మూసుకుని ఉండటం మంచిదని, ఒకవేళ మాట్లాడితే నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం మంచిదని, ఇంకొకసారి పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లు అని మాట్లాడితే నీ వ్యక్తిగతం, నీ కుటుంబం వ్యక్తిగతం గురించి మాట్లాడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కు రాజకీయ పరిజ్ఞానం ఉంది కాబట్టి దశాబ్దాల కాలం పాటు బాగా ఆలోచన చేసి మంచి నిర్ణయం తీసుకుని ఒక ఆశ్చర్యమైన ఆలోచన శక్తి ద్వారా జనసేన ఆవిర్భవించిదని, మీలాగా అరువు తెచ్చుకొన్న పార్టీలో ఉంటూ, హద్దు అదుపు లేకుండా మతిస్థిమితం కోల్పోయి అనవసరమైన విషయాలు మాట్లాడుకుంటూ నీ వాళ్ళ ద్వారే అవహేళన చెందుతూ, అవమానింపబడుతూ ఓటమికి సిద్ధంగా ఉన్నావని ఎద్దేవా చేశారు. నాడు మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి, విజయ్ సాయి రెడ్డి, వాసిరెడ్డి పద్మ, వాగే రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్,బుగ్గన రాజేంద్రప్రసాద్, పార్థసారథి మొదలగు వారందరూ వ్యక్తిగత గోప్యత విషయమై మాట్లాడుతూ డేటాలో ఉన్న ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, బ్యాంకు పాస్బుక్, ఇన్కమ్ టాక్స్ వివరాలు ప్రైవేట్ చేతుల్లోకి వెళ్ళకూడదని ఓహో అని ఊదరగొడుతూ నేడు యువతను తప్పుదోవ పెట్టిస్తూ వారి ద్వారా మీరు పంపిస్తున్న డేటా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయిందని తద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నష్టం కలిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు అన్నది మా అధ్యక్షుల వారి మనోవేదన అని చెప్పారు. అవసరమైతే వాలంటీర్లకు ఇంకో ఐదు వేలు ఎక్కువ ఇచ్చే ప్రయత్నం చేస్తాం గానీ వారి కడుపు కొట్టే ప్రసక్తే లేదని మా అధ్యక్షులు తెలిపారు. స్వామి నువ్వు ఈ నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలని వచ్చిన వాడవైతే చివరగా కార్వేటి నగరం నుండి వయా దేవళంపేట మీదుగా కొత్తపల్లి మిట్ట వరకు రోడ్డును విస్తరించి ప్రమాదాల బారి నుండి నియోజకవర్గ ప్రజలను రక్షించుమని, పెనుమూరు నుండి చిత్తూరుకు వెళ్లే రహదారిలో శాతంభాకం వద్ద పడిన గుంతను సరి చేయమని, వెంగల్ రాజు కుప్పం వద్ద ఉన్న బ్రిడ్జిని రిపేరు చేయమని, వెదురుకుప్పంలో డిగ్రీ కళాశాల నిర్మించమని, గంగాధర్ నెల్లూరు మండలంలో ఉన్న 32 గ్రామ పంచాయతీలలో ఉన్న ప్రజలు చిరస్మరణీయంగా నిన్ను గుర్తుపెట్టుకునేటట్లు దానికి ఒక ప్రాధాన్యత తీసుకొని రమ్మని ఛాలెంజ్ విసిరారు. చివరగా ఈ నియోజకవర్గ దేనికి ప్రసిద్ధి అని సూటిగా ఆయనను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, ప్రధాన కార్యదర్శి నరేష్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, టౌన్ ఉపాధ్యక్షులు మణి పాల్గొన్నారు.

## దిబ్బపాలెం గ్రామ యువతకు క్రికెట్ కిట్ అందజేత

**విశాఖపట్నం (జనస్వరం) :** చీడికాడ మండలం దిబ్బపాలెం గ్రామ యువతకు మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపరెడ్డి కృష్ణ ఒక క్రికెట్ కిట్ ను రాము శివ తులసీరామ్ చేతుల మీదుగా గ్రామ యువతకు అందజేశారు. అడిగిన వెంటనే స్పందించి మా గ్రామానికి క్రికెట్ కిట్ అందించినందుకు గాను దెబ్బపాలెం గ్రామ జనసైనికులు రాయపరెడ్డి కృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. దిబ్బపాలెం గణేష్, రాము, శివ, తులసి రాం, చెర్రీ, రాజేష్ గ్రామ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## రోజు రోజుకి దిగజారుడు రాజకీయాలు చేస్తున్న వైసీపీ నేతలు

**గుంటూరు (జనస్వరం) :** రాష్ట్రంలో జరుగుతున్న అరాచక, అవినీతి పాలనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో వైసీపీ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగుతూ రోజురోజుకీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ విమర్శించారు. వైసీపీ నేతలకు సంస్కారాన్ని ప్రసాదించమంటూ గురువారం స్థానిక శ్రీనివాసరావుతోటలోని స్వతంత్ర సమరయోధులు కన్నెగంటి హనుమంతు విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ రెడ్డితో పాటూ మంత్రుల చిత్రపటాలను సంస్కారవంతమైన త్రిబుల్ ఎక్స్ సబ్బుతో కడిగి మురికినీటితో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు సహజమని కానీ వైసీపీ నేతలు ప్రతిపక్ష నేతల వ్యక్తిత్వ హణనానికి పాల్పడుతూ రాజకీయాల్ని కలుషితం చేశారని విమర్శించారు. శృతిమించిన అసభ్యకర పదజాలంతో పాటూ ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత దాడులకు సైతం తెగబడుతున్న వైసీపీ నేతల తీరు గర్హనీయం అన్నారు. మంత్రి జోగి రమేష్ ప్రతిపక్ష నేతలపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమన్నారు. ప్రజలతో పాటూ సొంత పార్టీ నేతలే వైసీపీ నేతల వ్యాఖ్యల్ని నిరసిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతల తీరుమారకపోతే తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని వైసీపీ నేతల్ని నేరేళ్ళ సురేష్ విమర్శించారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి



ఆళ్ళ హరి మాట్లాడుతూ యథా ముఖ్యమంత్రి తథా మంత్రులు అన్నట్లుగా ముఖ్యమంత్రి పదవిలో ఉంది జగన్ రెడ్డి చేస్తున్న సిగ్గుమాలిన వ్యాఖ్యలకు కొనసాగింపుగా మంత్రులు సైతం భూతులతో విరుచుకుపడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రం 151 మంది శాడిష్టుల చేతిలో బందీ అయిపోయిందని, ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పనికిమాలిన మాటలు ఆపి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని, లేనిపక్షంలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో 22 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, నగర కమిటీ సభ్యులు బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, సోమి ఉదయ్, కొలసాని బాలకృష్ణ, శెట్టి శ్రీను, గడ్డం రోశయ్య, నందూరి స్వామి, తాడికొండ శ్రీను, వడ్డె సుబ్బారావు, బాలాజీ, ఫణి, మారాసు అన్వేష్, పీ రమేష్, కాశీ, మల్లి, అలా కాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి డాక్టర్ కందుల చేయూత

**విశాఖపట్నం (జనస్వరం) :** నిరుపేద కుటుంబానికి విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అండగా నిలిచారు. బీచ్ లో జరిగిన ప్రమాదంలో కాళ్లు చచ్చు బడిపోయి నడవలేని స్థితిలో ఉన్న యువకునికి వీల్ చైర్ ను అందజేశారు. పవనన్న ప్రజా బాట 80వ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 41వ వార్డు జ్ఞానాపురంలో ఆ యువకుని ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. వీల్ చైర్ ను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఊహించని విధంగా ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉన్న యువకుడికి తను అండగా ఉంటానని తెలిపారు. ఈ మేరకు ఆ యువకుడికి వీల్ చైర్‌ను అందించడం కూడా జరిగిందన్నారు. తనకు ప్రజలకు మంచి చేయడమే తెలుసు అని చెప్పారు. ఎవరు ఎటువంటి కష్టంలో ఉన్న వారిని ఆదుకుంటానని పేర్కొన్నారు. 80 రోజుల నుంచి నియోజకవర్గంలో పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమం నిర్విరామంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని సుమారుగా అన్ని వార్డులలో పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మంచి చేసేందుకు తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు జనసేన నాయకులు అంతోని, చెరుకూరు గణేష్, అప్పారావు, మణి, ప్రసాద్, సంతోష్, జానకి, మంగ, లలిత, ఝాన్సీ, కుమారి, దుర్గ, దక్షిణ నియోజకవర్గం జనసేన యువ నాయకులు కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**ఆముదాలవలస (జనస్వరం) :** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో క్రియాశీలక వాలంటీర్లకు కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ దేశ చరిత్ర లో ఎన్నడు లేని విధంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు ఐదు లక్షల ప్రమాద బీమా కల్పించి తద్వారా వారి కుటుంబాలకు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అండగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు, మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్, కొత్తకోట నాగేంద్ర ఎలకల రమణ, ఎంపీటీసీ అంపిలి విక్రమ్, కొంచాడ సూర్య, వీర గొట్టపు బాలమురళి, తదితరులు పాల్గొన్నారు.

## కొండ చరియలు విరిగి పడిన ప్రాంతాన్ని పరిశీలించిన జనసేన నాయకులు



**విజయవాడ (జనస్వరం) :** విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ఘాట్ రోడ్డు కొండ చెరియలు జారిపడిన ప్రాంతాన్ని, కేశఖండనశాలను జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ నగర కార్యదర్శి కొరగంజి. వెంకటరమణ, నగర అధికార ప్రతినిధి ముద్దాన .స్టాలిన్, నాయకులు చిప్పల.కృష్ణతో కలిసి సందర్శించారు. అదృష్టం బాగుండి ఎటువంటి నష్టం జరగలేదు. ఆలయ ఈవో, అధికారులు, పాలకమండలి తక్షణమే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఘాట్ రోడ్డుపై కొండ చెరియలు జారి పడకుండా తగు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రావణమాసంలో అమ్మవారి ఆలయానికి భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఆలోపే ఘాట్ రోడ్డుపై రాకపోకలను పునరుద్ధించాలన్నారు. వేలాది మంది భక్తులు వచ్చి ఎంతో పవిత్రంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించే కేశఖండనశాలలో వసతులు అధ్వానంగా ఉన్నాయన్నారు. దుర్గా ఘాట్ లో పవిత్ర స్నానం ఆచరించేందుకు అవకాశం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు.

## లోకం మాధవి ఆధ్వర్యంలో గడపగడపకు జనసేన

**నెల్లిమర్ల (జనస్వరం) :** గడపగడపకు జనసేన కార్యక్రమంలో భాగంగా పూసపాటి రేగ మండలంలోని, కొల్లాయివలస గ్రామంలో లోకం మాధవి పర్యటించారు. గడపగడపకి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకి తమ ఓటు వేసి జనసేన పార్టీకి మద్దతు తెలియజేయాలని కోరారు. ఆ గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుంటున్న మాధవి ముఖ్యంగా నీటి సమస్యతో గ్రామస్తులు ఎంతో ఇబ్బందికి గురవుతున్నట్లు తెలుసుకున్నారు. లోకం మాధవి మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమకి అధికారం కట్టబెడితే, ప్రతి ఇంటికి త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు, తాను మాట ఇచ్చి మోసం చేసే నాయకురాలను కాదని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడతానని తెలిపారు. అలాగే అర్హులైన వారికి ప్రభుత్వం నుండి సహాయం అందడం లేదని తెలుసుకున్న మాధవి, ఆ బాధితులతో కలసి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేసి వారికి న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు.

